WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 04 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 35
పేజీలు: 08 | వెల: రూ.2:00



## విభజన సమస్యలపై పరస్పరం చర్చించుకోవాలి

**ఇరు రాష్ట్రాల అధికారులకు హోంశాఖ సూచన**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రలు పరస్పరం సహకరించుకోవాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ సూచించారు. ఇరు రాష్ట్రాల అధికారులతో ఆయన సమావేశంలో ఇదే విషయం స్పష్టం చేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినా కొన్ని ముఖ్యమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా

– మిగతా 2లో



## 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ**

హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు

– మిగతా 2లో



# ఎన్నాళ్లిలా వాయిదా..?

## డీఎస్సీ నియామకాలు చేపట్టరా?

## ప్రభుత్వ తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): 2008 డీఎస్సీలో అర్హత పొందిన అభ్యర్థులు 2367 మందికిగాను 1382 మంది కాంట్రాక్ట్ నియామకాలకు ఆసక్తి చూపారని, ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను జనవరి 23న విడుదల చేసిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, గడువు ముగిసిన వెంటనే నియామక ప్రక్రియను కొనసాగిస్తామన్నారు. అయితే దీనికి ధర్మాసనం నిరాకరిస్తూ

– మిగతా 2లో

**డీఎస్సీ 2008 అభ్యర్థుల పిటీషన్‌పై హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. 2008 డీఎస్సీకి సంబంధించి 1382 పోస్టుల భర్తీకి సిద్ధంగా ఉన్నామని, అయితే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, అది పూర్తయ్యేదాకా గడువు ఇవ్వాలంటూ ప్రభుత్వం హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, జస్టిస్ ఈడ తిరుమలాదేవిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. 2008 డీఎస్సీలో భర్తీకాని ఎస్జీటీ పోస్టులను ఏపీలో వలె అర్హత సాధించిన బీఈడీ అభ్యర్థులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకం చేపట్టాలన్న హైకోర్టు 2024 ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. సబ్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం నియామకాలు చేపట్టడానికి సిద్ధంగా ఉండన్నారు.**

# రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

- తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- త్వరలో దేశమంతా 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోంద న్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర

– మిగతా 3లో

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

## ఎస్సీవర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చర్చ

### ఉదయం కేబినేట్ భేటీలో బీసీ నివేదికకు ఆమోదం

### అసెంబ్లీకి కేసీఆర్ రావాలన్న మంత్రి పొన్నం



హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్,

– మిగతా 2లో

## డిప్యూటీ సీఎం భట్టితో బీసీ కమిషన్ సభ్యుల భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర

– మిగతా 2లో

## తెలంగాణలో కులగణన చేసిచూపాం

- దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది
- మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్
- నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్దిలేని ప్రభుత్వం
- అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు

– మిగతా 2లో



## కుంభమేళాలలో జనజాతర

- వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం
- మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు
- భక్తుల తాకిడిపై సిఎం యోగి వేకువజామునే సమీక్ష

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి3(సాక్ష్యం): ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌని అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున

– మిగతా 2లో

## తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారు

హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): తెలంగాణ ఈఏపీ సెట్ ఖరారైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి వెల్లడించింది. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించనుంది. తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు జరగనున్నాయి.

## బిజెపి అధ్యక్ష పదవిపై తర్జనభర్జన

**ఎవరికి అప్పగించాలన్న దానిపై కుదరని ఏకాభిప్రాయం**

- బిజెపి జిల్లాల అధ్యక్షుల నియామకం
- ఏడుగురు రెడ్డీలకు చాన్స్
- 15 మంది బీసీలకు అవకాశం
- వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు
- ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్
- ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్

హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): ఎతెలంగాణ కమల దళపతి నియామకం ఈ నెల 15 నాటికి పూర్తవుతుందని భాజపా వర్గాలు చెబుతున్నాయి. కిషన్ రెడ్డి స్థానంలో ఎవరికి పగ్గాలు అప్పగించాలన్న మీమాంసలో అధిష్టానం ఉంది. ఇప్పటికే అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ , రామచందర్ రావు పేర్లు ప్రముఖంగా

– మిగతా 2లో

# బీసీ కులగణనపై ప్రభుత్వం కాకిలెక్కలు

## తెలంగాణలో 50నుంచి 52శాతం బీసీల సంఖ్య

- బీసీ గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్
- బీసీల జనాభా తక్కువ చేసిచూపారు
- భాజపా ఎమ్మెల్యే పాయల శంకర్



కరీంనగర్,ఫిబ్రవరి3(సాక్ష్యం): బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు.

– మిగతా 3లో

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి



- పార్టీమారిన ఎమ్మెల్యేలపై వేటుతప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పిలుపు

## కేటీఆర్ పిటిషన్‌ను 10వ తేదీకి వాయిదా వేసిన సుప్రీం

హైదరాబాద్,ఫిబ్రవరి3(సాక్ష్యం): బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.

– మిగతా 2లో

# కృత్రిమ మేధలో రాణించేలా ఏఐ వర్సిటీ

## ఏఐ అంటే హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా చేస్తాం

### ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం

– మిగతా 2లో

# సంపాదకీయం

## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించు కోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ది లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్‌పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్‌బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్‌కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ది చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# ఎన్నాళ్లిలా వాయిదా..?



మొదటిపేజీ తరువాయి..

2008 నుంచి నియామకాల కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు మళ్లీ ఎన్నికల ప్రవర్తనా నియామవళి అంటూ వాయిదా వేస్తారా అంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. తమ ఉత్తర్వుల ప్రకారం నియామకాలు చేపట్టాల్సిందేనని హైకోర్టు ఏజీని ఆదేశించింది. నియామకాలు చేపట్టకుండా ఎన్నాళ్లిలా వాయిదా వేస్తూ వస్తారంది. ఇది వరకు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాల్సిందేనని, పాత నోటిఫికేషన్‌కు ఎన్నికల ప్రవర్తనా నియామావళితో ముడిపెట్టరాదని హైకోర్టు తేల్చి చెప్పింది. దీనిపై గడువు పొడిగించే ప్రసక్తే లేదని, ఇందులో ఎలాంటి కారణాలు చెప్పొందంది. ఇప్పటికే నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఎదురు చూస్తూ ఉన్నారని, ఇంకా వాయిదా వేయడం సరికాదని హైకోర్టు పేర్కొంది. నియామకాలు చేపట్టకపోతే తదుపరి విచారణకు ఉన్నతాధికారులు హాజరుకావాల్సి ఉంటుందంటూ హైకోర్టు పేర్కొంది. 2008 డీఎస్సీ అభ్యర్థుల పిటీషన్లపై హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ విచారణను 10వ తేదీకి వాయిదా వేసింది. ఎస్జీటీ పోస్టుల భర్తీకి 2008 డీఎస్సీ నోటిషికేషన్ జారీ అయింది. తరువాత డీఎడ్ అభ్యర్థులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించగా ఓ పైపు బీఎడ్ అభ్యర్థులు, మరోవైపు డీఎడ్ అభ్యర్థులు అప్పీళ్లపై అప్పీళ్లు వేసుకుంటూ ట్రైబ్యునల్ నుంచి సుప్రీంకోర్టు దాకా 15 ఏళ్లుగా పోరాటం చేస్తూ వస్తున్నారు. అనంతరం జరిగిన పరిణామాల్లో ఎస్జీటీ పోస్టులు డీఎడ్ అభ్యర్థులతో భర్తీ అయ్యాయి. అయినప్పటికీ చాలా పోస్టులు మిగిలిపోయాయి. మిగిలిన పోస్టుల్లో అయినా 2008లో అర్హత సాధించిన బీఎడ్ అభ్యర్థులను నియమించాలని అభ్యర్థులు కోరుతూ వచ్చారు. ఈ కేసు విచారణ సందర్భంగా 2008లో మెరిట్ సాధించిన 2193 మందికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం గత ఏడాది తెలంగాణ హైకోర్టుకు నివేదించింది. 60 ఏళ్ల వరకు కాంట్రాక్ట్ నియామకాల్లో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. దీంతో ఇదే ప్రాతిపదికన తెలంగాణలోనూ నియామకాలు చేపట్టాలని 2024 ఫిబ్రవరిలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ప్రభుత్వం ఉపసంఘం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తెప్పించి నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. 2008 డీఎస్సీల్లో అర్హత సాధించి పోస్టు పొందని 2367 మందికిగాను 1382 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో సిద్ధంగా ఉన్నారని, నియామకానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళి రావడంతో అది ముగిసేదాకా గడువు కావాలని ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం



మొదటిపేజీ తరువాయి..

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్దేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

మొదటిపేజీ తరువాయి..

అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# కృత్రిమ మేధలో రాణించేలా ఏఐ వర్సిటీ


మొదటిపేజీ తరువాయి..

చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# కుంభమేళాలలో జనజాతర

మొదటిపేజీ తరువాయి..

3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది.జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.



# డిప్యూటీ సీఎం భట్టితో బీసీ కమిషన్ సభ్యుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.



# సోనియాకు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై భాజపా ఎంపీలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభోపన్యాసం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ అభ్యంతరకర పదాలు వాడారని ఆరోపించారు. సోనియా చేసిన వ్యాఖ్యలు రాష్ట్రపతి గౌరవానికి భంగం వాటిల్లేవేనని అందులో పేర్కొన్నారు.'సోనియా గాంధీ వాడిన పదాలు రాష్ట్రపతి స్థాయి, గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయి. అటువంటి వ్యాఖ్యలు పార్లమెంటు సమావేశాల పవిత్రతను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాం' అని భాజపా ఎంపీలు పేర్కొన్నారు. ఈ అంశానికి ఉన్న తీవ్రత దృష్ట్యా.. వీటిని పరిగణనలోకి తీసుకొని సోనియా గాంధీపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం పూర్తయిన అనంతరం సోనియా గాంధీ మీడియాతో మాట్లాడారు. ప్రసంగం చివరకు వచ్చేసరికి రాష్ట్రపతి బాగా అలసిపోయారని, ఆమె మాట్లాడలేకపోయారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భాజపా తప్పుబట్టింది. ఈ క్రమంలోనే సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చింది.

# 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

మొదటిపేజీ తరువాయి..

వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం.లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్లు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోంది.' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

# విభజన సమస్యలపై పరస్పరం చర్చించుకోవాలి


మొదటిపేజీ తరువాయి..

చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు రెండేళ్ల తర్వాత విభజన చట్టం అమలుపై హోంశాఖ లోతుగా సమీక్షించింది. సమన్వయంతో ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించుకోవాలని హోంశాఖ సూచించింది. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు మద్దతు ఉంటుందని తెలిపింది. నిధుల పంపకాల్లో సమస్యలపై సానుకూల దృక్పథంతో ఉండాలని హోంశాఖ సూచించింది. తమకే ఎక్కువ కావాలని పట్టుబడితే ఇద్దరికీ నష్టం వస్తుందని చెప్పినట్టు సమాచారం. 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలు తీసుకొని ముందుకెళ్లాలని అధికారులు నిర్ణయించారు. తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని హోంశాఖ కార్యదర్శి చెప్పినట్టు తెలిసింది.

# బిజెపి అధ్యక్ష పదవిపై తర్జనభర్జన

మొదటిపేజీ తరువాయి..

వినిపిస్తున్నాయి. పాత, కొత్త అనే విభేదాలు తలెత్తడంతో అధిష్ఠానం మధ్యేమార్గాన్ని అన్వేషిస్తున్నట్లు సమాచారం. దీంతో అధ్యక్ష పదవి కోసం తెరపైకి కొత్తపేర్లు వచ్చాయి. అనూహ్యంగా మురళీధర్ రావు, డీకే అరుణ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరిలో ఒకరికి అధ్యక్ష పదవి దక్కితే బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర శాసనసభాపక్షనేతగా రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి కొనసాగుతున్నారు. అధ్యక్ష పదవి రెడ్డి లేదా వెలమకు దక్కితే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది కాబట్టి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని తెరపైకి తెచ్చింది. బీసీలకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని భావిస్తోంది. ఈటల లేదా ధర్మపురి అర్వింద్‌లో ఒక్కరికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ బీసీకి అధ్యక్ష పదవి దక్కితే వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రస్తావన లేనట్లేనని కాషాయ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన




వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు. జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్ పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.

# బీసీ కులగణనపై ప్రభుత్వం కాకిలెక్కలు

మొదటిపేజీ తరువాయి..

కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.
రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామిక వాదులంతా స్వాగతించాలని చెప్పారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ఎ÷-లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికీ అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు. కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపించారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. వాస్తవ విరుద్ధంగా నివేదిక ఉందన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉందన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ' ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది. ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ యత్నిస్తోంది. భారాసకు పట్టిన గతే త్వరలోనూ కాంగ్రెస్ ప్రభుత్వానికీ పడుతుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ చూసి దేశ ప్రజలంతా సంతోషపడుతున్నారని తెలంగాణ పాయల్ శంకర్ అన్నారు. గడచిన 75 ఏళ్లల్లో ఎప్పుడూ ఇలాంటి బడ్జెట్ రాలేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీల గురించి మాట్లాడాలన్నారు.

## జాతుల మధ్య ఘర్షణను రేపేలా సిఎం ఆడియో

### ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించిన సుప్రీం


న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(సాక్ష్యం): జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్ రగిలిపోతోంది. హింసను ప్రేరేపించడం వెనక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ హస్తం ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆడియోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఆడియో క్లిప్‌కు సంబంధించి ప్రభుత్వ ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు సంబంధించి కొన్ని ఆడియోలు లీక్ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో హింసను ప్రేరేపించారని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఆడియో క్లిప్‌లను దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ అయిన 'ట్రూత్ ల్యాబ్స్' పరిశీలించిందని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. అందులోని వాయిస్.. సీఎం గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చిందన్నారు. వాదనలు విన్న అనంతరం.. ఈ ఆడియోలకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ సీఎఫ్ఎస్ఎల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. కాగా.. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరకాలంగా మణిపుర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసను నిలువరించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సీఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయి.

# విమాన ప్రయాణికురాలికి అత్యవసర వైద్యం

## హార్ట్ స్ట్రోక్ బాధితురాలు అనురాధకు సీపీఆర్.. ఒకరి ప్రాణాలు కాపాడిన వైనం

### ఆకాశంలో నిజామాబాద్ డాక్టర్ ప్రతిమరాజ్ ప్రతిభ

నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 3 : ఈ సృష్టిలో ప్రాణాలు పోసేది తల్లితండ్రులు అయితే, ప్రాణాలు కాపాడేది వైద్యులు. అందుకే మన



పూర్వీకులు గ్రంథాల్లో వైద్యో నారాయణో హరి అన్నారు. అలాంటి పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ, కాసుల సంపాదనలో కొందరు వైద్యులు వృత్తికే కళంకం తెస్తున్నారు. మరోవైపు కొందరు వైద్యులు తమ అత్యవసర వైద్య సేవలతో వృత్తి గౌరవాన్ని పెంచుతున్నారు. ఇలా వైద్య వృత్తి గౌరవాన్ని పెంచుతున్న వారిలో నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ డాక్టర్ ప్రతిమ రాజ్ ముందుంటారు. ఆమె ఎక్కడున్నా వైద్య వృత్తికే వన్నె తెస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. దీనికి మూడు రోజుల కిందట మధ్యహ్నం మూడున్నర గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానంలో జరిగిన ఓ సంఘటననే ప్రత్యక్ష నిదర్శనం. వివరాల్లోకి వెళ్తే... మూడు రోజుల కిందట అనురాధ అనే ప్రయాణికురాలు విజయవాడ నుంచి తన స్వస్థలం ఆయిన హైదరాబాద్ వెళుతుంది. ప్రయాణంలో ఆమెకు గుండె పోటు వచ్చింది. దీంతో విమాన సిబ్బంది అత్యవసర వైద్యానికి అనౌన్స్ మెంట్ చేశారు. విమానంలో ఎవరైనా వైద్యులు ఉంటే,



వెంటనే వచ్చి అత్యవసర వైద్య చికిత్స అందించాలని కోరారు. స్పందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ అత్యవసర వైద్యం చేయడానికి ముందుకు వచ్చారు. యుద్ధ ప్రతిపాదికన సీపీఆర్ చేశారు. విమాన సిబ్బంది అందించిన మెడికల్ ఎమర్జెన్సీ కిట్, ఆక్సిజన్ పరికరాలతోపాటు తన దగ్గర ఉన్న మెడికల్ కిట్లతో వైద్యం అందించారు. అత్యవసర వైద్యానికి రోగి అనురాధ స్పందించి వెంటనే కోలుకున్నారు. శ్వాస ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందారు. తిరిగి యధా స్థితికి వచ్చారు. దీంతో రోగి బంధువులు, ప్రయాణికులు, విమాన పైలట్, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అంతా సంతోషంతో చప్పట్లు కొట్టారు. విమానంలో ఇతర డాక్టర్లు ఉన్నప్పటికినీ, సకాలంలో స్పందించి అత్యవసర వైద్యం అందించిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు రోగి అనురాధ ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపింది. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ ప్రతిమ రాజ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొంది. విమాన పైలట్, సిబ్బంది, ప్రయాణికులు డాక్టర్ ప్రతిమ రాజ్ ను అభినందించి, ప్రశంసల జల్లు కురిపించారు. జీవితాంతం గుర్తుండిపోయేలా ఆమెతో ఫోటోలు దిగారు. వైద్య వృత్తికే వన్నె తెచ్చిన ప్రతిమ రాజ్ లాంటి వైద్యులు అరుదుగా ఉంటారని, ఆమెకు భగవంతుడు ఆయు ఆరోగ్యాలు ప్రసాదించి, వైద్య సేవలు అందించేలా చూడాలని దేవుణ్ణి కోరుకున్నారు. దీంతో గగనతలంలో సైతం నిజామాబాద్ ఖ్యాతి ఎగిరినట్టయింది.

# ఉచిత గాలి, నీరు ఉత్తదేనా?

## పెట్రోల్ బంకుల్లో కనిపించని ఉచిత సౌకర్యాలు...

పెట్రోల్ బంకులు కేవలం ఇంధనం అమ్మే ప్రదేశాలే కాదు, ప్రజలకు అత్యవసర సౌకర్యాలు అందించే కేంద్రాలు కూడా. ఉచిత గాలి, తాగునీరు, మరుగుదొడ్లు, ఫోన్ సదుపాయం, ఫిర్యాదు బాక్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ నిజామాబాద్ జిల్లాలోని చాలా పెట్రోల్ బంకుల్లో ఎలాంటి ఉచిత సౌకర్యలు కల్పించకుండా ఇష్ట రాజ్యం నడిపిస్తున్నారు.

ఆర్మూర్, సాక్ష్యం, ఫిబ్రవరి 3 :

### ఉచితం లేని ఉచిత గాలి :-

నిజామాబాద్ లోని నూతన బైపాస్ రోడ్డుపై ఒక పెట్రోల్ బంకుకు తన కారులో వచ్చిన రాజేష్ టైర్లలో గాలి నింపేందుకు ప్రయత్నించగా, అక్కడి సిబ్బంది "మిషన్ పనిచేయడం లేదు" అని సమాధానం ఇచ్చారు. మరో బంకుకు వెళ్లగా అక్కడ సిబ్బంది లేదు. చివరకు మూడో బంకులో ఉచిత గాలి మిషన్ అస్సలు లేదని తెలిసింది. చివరకు ప్రైవేట్ మెకానిక్ వద్ద డబ్బులు చెల్లించి గాలి నింపించాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక్కరి అనుభవం కాదు. ఎంతోమంది వాహనదారులు పెట్రోల్ బంకుల్లో ఉచిత గాలి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.

### నీటి కొరత – తాగాలనుకున్నా దొరకని నీరు!

వాహనాల్లో ఇంధనం నింపుకున్న తర్వాత చల్లని నీరు తాగుదామంటే



పెట్రోల్ బంకుల్లో నీటి సదుపాయం ఉండడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి బంకులో తాగునీరు అందుబాటులో ఉండాలి. కానీ, చాలా బంకుల్లో త్రాగునీరు సౌకర్యం లేదు.

### స్వచ్ఛభారత్‌కు విరుద్ధంగా పెట్రోల్ బంకులు...

స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి పెట్రోల్ బంకులో శుభ్రతతో కూడిన మరుగుదొడ్లు ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. కానీ చాలా బంకుల్లో వీటిని వాహనదారులకు అందుబాటులో ఉంచకుండా తాళం వేసి ఉంచుతున్నారు. బంకు సిబ్బంది కోసం మాత్రమే వీటిని వినియోగిస్తు న్నారు. కొన్ని చోట్ల మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ అవి శుభ్రంగా లేక, దుర్వాసనతో వాహనదారులు వాటిని ఉపయోగించలేకపోతున్నారు.
మరుగుదొడ్లు మూసివేసి ఉంచడం, శుభ్రంగా నిర్వహించకపోవడం వాహనదారులకు పెద్ద ఇబ్బంది మారింది. "టాయిలెట్ కోసం వెళ్తే అది బంద్ అయి ఉంటుంది, లేకపోతే వాడే పరిస్థితిలో ఉండదు" అని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుటుంబ సమేతంగా స్వంత వాహనాల పై దూర ప్రయాణాలు చేసే వారికి మహిళలకు మూత్రశాలలు లేక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంటాయి.

### ఫోన్, ఫిర్యాదు బాక్స్ అవసరం

అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ ఉపయోగించేందుకు బంకుల్లో సదుపాయం ఉండాలి. ప్రతి బంకులో ఫిర్యాదు బాక్స్, రిజిస్టర్ బుక్ ఉండాలి. ప్రజలు తమ సమస్యలను రాస్తే, అధికారి దృష్టికి వెళ్తాయి. కానీ, చాలా బంకుల్లో ఇవి కనబడటం లేదు. ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా అందుబాటులో ఉండాల్సి ఉన్నా, ఏ బంకులోనూ కనిపించదు.

### అధికారుల నిర్లక్ష్యం:-

పెట్రోల్ బంకుల నిర్వాహకులు కనీస సదుపాయాల మీద శ్రద్ధ పెట్టకపోవ డానికి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే కారణం అని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. "పెట్రోల్ ధరలో మెయింటెనెన్స్ ఛార్జీ కూడా వసూలు చేస్తారు. కానీ ఆ డబ్బు ఎక్కడ ఖర్చవుతోంది?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

### ఫిర్యాదు చేయాలనుకుంటే..

ఏదైనా పెట్రోల్ బంకులో ఉచిత సౌకర్యాలు లేనియెడల ఆయిల్



కంపెనీలకు ఫిర్యాదు చేయవచ్చు:

IOCL (ఇండియన్ ఆయిల్): 1800-2333-555
HPCL (హిందుస్తాన్ పెట్రోలియం): 1800-2333-999
BPCL (భారత్ పెట్రోలియం): 1800-22-4344

సివిల్ సప్లై ఆఫీసర్ లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చు కానీ ప్రజల కు వారి హక్కుల గురించి తెలియక ఫిర్యాదు చేయలేక పోతున్నారు.

### అధికారుల స్పందన అవసరం..

ఏదైనా పెట్రోల్ బంకులో ఉచిత సౌకర్యాలు లేనియెడల ఆయిల్ కంపెనీలకు ఫిర్యాదు చేయవచ్చు:
- ✅ IOCL (ఇండియన్ ఆయిల్): 1800-2333-555
- ✅ HPCL (హిందుస్తాన్ పెట్రోలియం): 1800-2333-999
- ✅ BPCL (భారత్ పెట్రోలియం): 1800-22-4344

సంబంధిత అధికారులు ఈ విషయంపై తక్షణమే స్పందించి, పెట్రోల్ బంకుల్లో కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించే బంకులపై కఠిన చర్యలు తీసుకుని, ప్రజలకు న్యాయం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## అంగన్‌వాడీలకు నిధులు పెంచాలి

### కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని కేంద్ర మంత్రికి వివరించారు సీతక్క.

## మౌనిక చారిటబుల్ ఫౌండేషన్, ట్రస్టు అధినేత్రి మౌనిక రెడ్డిని పరామర్శించిన హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ ప్రముఖులు

హైదరాబాద్(సాక్ష్యం):
మౌనిక రెడ్డి సోదరుడు చెలికం శ్రీనివాసులు రెడ్డి ( #ఎం సి ఎఫ్ ట్రస్టు మెంబర్ ) ఈ మధ్యన, జనవరి 1 వ తేది, 2025 వ నూతన సంవత్సరం, తెల్లవారుజామున రోడ్డు



ప్రమాదంలో మరణించిన విషయం అందరికీ తెలిసిందే...
మరణించిన సమయంలో మౌనిక రెడ్డి...స్నేహితులు, శ్రేయోభిలాషులు, వివిధ వ్యాపార, సినిమా, పత్రికా రంగాల్లోని ప్రముఖులు, CEO లు సన్నిహితులు, ఫ్యామిలీ ఫ్రెండ్స్, ప్రముఖ డాక్టర్స్, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులైన మిత్రులు, IPS, IAS, IRS, IFS అధికారులు/మిత్రులు... వేరు వేరు ప్రదేశాల్లో, మరియు కొంతమంది విదేశాల్లో వారి ముఖ్యమైన పనులలో వుండి మౌనిక రెడ్డి తమ్ముడి అంతిమ యాత్రకు, అంత్యక్రియ లకు... హాజరుకలేకపోయారు. ఈ నేపథ్యంలో సోమవారం మొదలు హైదరాబాద్ లోని మౌనిక రెడ్డి నివాసానికి/కార్యాలయానికి వెళ్లి ఆమెను, ఆమె కుటుంబసభ్యులను పరామ ర్శించారు. మౌనిక రెడ్డి తమ్ముడి చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు...మౌనిక రెడ్డికి దైర్యం చెప్పి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు

GENNEX LABORATORIES LIMITED you can trust
జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్
CIN: L24230TG1990PLC011168
నమోదిత కార్యాలయం చిరునామా: సర్వే నెం.133, IDA బొల్లారం, జిన్నారం మండలం, మెదక్ - 502 325, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా
బోర్డు సమావేశం నోటీసు
సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం శుక్రవారం ఫిబ్రవరి 14, 2025న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "ఆకాష్ గంగ', 3వ అంతస్తు, ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద నిర్వహించబడుతుందని, అంతర్లీనంగా చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ఆడిట్ చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ రిజల్ట్స్ ఫలితాల ఆమోదం నిమిత్తం నోటీసు ఇవ్వబడింది.
పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్‌సైట్ http://www.gennexlab.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ (www.bseindia.com) లో కూడా అందుబాటులో ఉంది.
జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్ కోసం
సం/-
దినేష్ కుమార్ కేజ్రీవాల్
కంపెనీ సెక్రెటరీ
స్థలం: హైదరాబాద్
తేది: 03/02/2025

# రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.



MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179 యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కోసం)
క్రింద సంతకందారు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయినందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12)తో చదవబడిన రూల్ 9 క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీని నోటీసును స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింద సంతకందారు అతనికి/ఆమెకు *[యాక్ట్], రూల్ 9తో చదవబడిన సెక్షన్ 13(4) క్రింద అందజేయబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని సింబాలిక్ స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధరణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధరణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరించడం జరుగుతుంది మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు సంబంధిత ప్రతి ఆస్తికి క్రింద పేర్కొన్న విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు మరియు లోన్ అకౌంట్ నంబర్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | ఆంజనేయులు అరవ, చెన్నమ్మ అరవ & వజ్రాల బ్రహ్మయ్య/ CO90COLONS000005003002/ కడప | సర్వే నెం. 426/3, వార్డు నెం. 7, సోమిరెడ్డి పల్లె పంచాయతీ, సోమిరెడ్డి పల్లె గ్రామం, బి.మఠం మండలం, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్: 516503 | 12-02-2024 & రూ. 5,63,852/- | 31-01-2025 |

తేది: 04.02.2025, ప్రదేశం: కడప
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్క పొలిటికల్ పార్టీ పాటించాలి



**మెదక్ జిల్లా 3 ఫిబ్రవరి ప్రతినిధి సాక్ష్యం:** ఇండిపెండెంట్ అభ్యర్థి తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. సోమవారం మెదక్ జిల్లా నిజాంపేట్ మండల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సంబంధిత తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ ఎన్నికల నిర్వహణకుజిల్లాలోని 21 మండలాల పరిధిలో గ్రాడ్యుయేట్ ( 22) టీచర్స్- (21) మొత్తం -43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.ఈ ఎన్నికలకు బ్యాలెట్ పేపర్స్ ఉపయోగిస్తారని, అవసరమగు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు.

ఎన్నికల నిర్వ హణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమ తులను పొలిటికల్ పార్టీలు తప్పనిసరిగా సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి



### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

**సాక్ష్యం (వరంగల్)03.ఫిబ్రవరి.** బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతుల స్వీకరణ...ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

### హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్




**మెదక్ జిల్లా ప్రతినిధి 3 ఫిబ్రవరి సాక్ష్యం:** బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసినందుకు కేంద్ర మంత్రిలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ గార్లు రాజీనామా చేయాలనీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ డిమాండ్ చేశారు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క గార్లు వెళ్లి ప్రధాన మంత్రి ని, కేంద్ర మంత్రులను కలసిన పట్టించు కోలేదు అని దుయ్య భట్టారు, 8మంది ఎంపీ లు 2కేంద్ర మంత్రులు ఉన్న ఫలితం శూన్యం అని ఆయన అన్నారు, 2ఎంపీ ఉన్న పొరుగు రాష్ట్రము 30,000వేల కోట్లు కేటాయించారు, తెలంగాణ రాష్ట్రము లో బీజేపీ కి 8ఎంపీ లు 2కేంద్ర మంత్రులను కూడా కేంద్రం పట్టించు కోలేదు అని పేర్కొన్నారు, అందుకే వారు రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు, బడ్జెట్ విషయం లో తమతో కలిసి బి ర్ స్ కేంద్రం పై పోరాటం చేయాలన్నారు, రాజకీయ లకు అతీతంగా మోడీ పై యుద్ధం ప్రకటించాలన్నారు.

## స్విమ్మింగ్ క్రీడాకారులను అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** పోలీస్ హెడ్ క్వార్టర్స్ హనుమకొండ లో 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో పతకాలు సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఐ.పి.ఎస్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై , 4×100 మీటర్స్ ఫ్రీ స్టైల్ రిలే విభాగంలోకాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) సాధించిన స్విమ్మింగ్ క్రీడాకారులు ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గౌరె శంకర్, పోలీస్ కానిస్టేబుల్స్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), రాపంగి వీరన్న, మహేష్ కర్ణాకర్, భీమగోని ప్రశాంత్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్) అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి.ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యునికి సన్మానం



**చిట్యాల ఫిబ్రవరి 03 (సాక్ష్యం);** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఉబ్బు నరసింహకి నల్గొండ జిల్లా సాయి ఉత్తమ వైద్య అధికారిగా ఎంపికై గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ప్రజలకి ఆరోగ్యాల పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ పనిచేస్తున్న డాక్టర్ నరసింహ కి అవార్డు రావడం పట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. నిబద్ధత తో పనిచేసే ఉత్తమ అవార్డు తెలుసుకోవడం పట్ల సంతోషంగా ఉందని మున్ముందు కూడా మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ఆం జనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, నాయకులు వట్టిపల్లి యాదయ్య, కాటం సత్తయ్య, ఎలకరాజు పుల్లయ్య,పబ్బుగిరి ప్రసాద్, అం శాల శ్రవణ్ కుమార్, చెరుకు నరేష్, గోలి నరేష్, వడ్డేపల్లి శివకుమార్, ఎండి అమీర్, ఉమ్మెత్తల శివ, బైకాని స్వామి పాల్గొనడం జరిగింది.

## వసంత పంచమి నీ పురస్కరించుకొని

# ప్రత్యేక పూజలు







**మెదక్ జిల్లా ప్రతినిధి 3 ఫిబ్రవరి సాక్ష్యం:** పొన్నం ప్రభాకర్ కామెంట్స్ తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధి తో పాటుగా దేశం లో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకోవడం జరిగింది. పభుత్వ పక్షాన విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నాం ప్రతి తల్లి తండ్రులు మీరు ఒక పూట శ్రమ పడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించండి ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యా కు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదు. తెలంగాణలో అటు బాసర ఇటు వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయాలు మన ప్రాంతం లో ఉన్నాయి ప్రభుత్వం తరపున దేవాలయాల అభివృద్ధి కానీ దేవాలయాలకు సంభందించిన విద్యాలయాలకు అభివృద్ధికి సంభందించిన విషయం లో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాం.

ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు , నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం తెలంగాణ లో చదువు రాదు అనే వారు ఉండొద్దు. తల్లి తండ్రులు పిల్లలను బాల్య కార్మికులుగా చేర్చే ప్రయత్నం చేయకండి.

## తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతోంది



ఎమ్మెల్యే కడియం శ్రీహరి


జనగామ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నిరసన



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ):** పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో తెలంగాణ పై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై చూపిన వివక్షతకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అద్వర్యంలో సోమవారం జనగామ ఆర్టీసీ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాజ్యాంగ స్ఫూర్తికి అభివృద్ధికి తోడ్పడుతుందని, బడ్జెట్ అన్ని రాష్ట్రాలకి సమానంగా కేటాయింపు ఉంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా దాదాపు 10 బడ్జెట్ లు ప్రవేశపెట్టినప్పటికి, తెలంగాణకు ఒరిగిందేమీ లేదని కడియం తెలిపారు. తెలంగాణ నుండి 8 మంది లోక్ సభ సభ్యులు ఉన్నారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం లో మంత్రులుగా ఇద్దరు ప్రాతినిధ్య వహిస్తూ గడ్డి పీకుతున్నారా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి , బండి సంజయ్ కి తెలంగాణ మీద ప్రేమ ఉంటే, సిగ్గుతో తల వంచుకొని రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. బీజేపీ పార్టీ మొదట నుండి తెలంగాణ వ్యతిరేక వైఖరిని అనుసరిస్తూ రాజ్యాగానికి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. అందరం కలసి సమైక్యంగా ఉండి బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు జిల్లా ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంద శాతం పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలు అందించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూ లన కార్యక్రమం పైన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించ డమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూ లన దినోత్సవం నిర్వహిస్తున్నా మని దీనిలో భాగంగా ఆల్బెండజోల్ మాత్ర లు 1-2 సంవత్సరాల పిల్లలకు 1/2 టాబ్లెట్,2-3 మూడు సంవత్సరాల పిల్ల లకు 1 టాబ్లెట్ పొడిచేసి అందించా లని,3-19 సంవత్సరాల పిల్లలకి ఒక టాబ్లెట్ చప్పరించేలా ఇవ్వాలని వైద్యా ధికారులు తెలిపారు.విద్యాశాఖ అధికా రులు మండలస్థాయిలో ఎంఈఓ,ఎచ్ ఎం లకు ఈ సమావేశం గుర్చి తెలియ జేసి ఏ ఒక్క విద్యార్థి కూడా మిస్ కా కుండా మాత్రలు వేసేలా చర్యలు తీసు కోవాలని సూచించారు.గ్రామాల్లో అం గన్వాడీ టీచర్లను ఇందులో భాగస్వా మ్యం చెయ్యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు తెలిపారు.జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సైతం ఈ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ట్రస్మా యాజమాన్యా లకు తెలిపారు.జూనియర్ కళాశాలలో సైతం ఈ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియెట్ శాఖ అధికారులకు తెలిపారు.జాతీయ నూ లి పరుగుల నివారణ దినోత్సవం గూ ర్చి గ్రామాల్లో టాం టాం అన్ని మున్సి పాలిటీ లలో మెప్మా మరియు మున్సి పల్ సిబ్బంది పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలని తెలిపారు.అదేవిధంగా పిల్లలకు చేతుల పరిశుభ్రత పైన, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కలిగించాలని దానితో వ్యాధుల వ్యాప్తి ని నివారించవచ్చని తెలిపారు.అన్ని పాఠశాల యాజమాన్యాలు ముందుగా నే వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం గురించి తెలియజేసి వంద శాతం పిల్ల లకు ఆల్బెండజోలు మాత్రలు అందించాలని తెలిపారు.అధికారు ల సమన్వ యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వాన్ కుమార్,డీడబ్ల్యూఓ లక్ష్మి కాంత్ రెడ్డి,మెప్మా పిడి హన్మంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌కు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో బడ్జెట్ కాపీల దగ్ధం..




**సాక్ష్యం న్యూస్మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రతినిధి ( శ్రీశైలం దేవరశెట్టి)**కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 -26 కేంద్ర బడ్జెట్ లో పేదలకు. రైతులకు. అసంఘటితరంగ కార్మికులకు. విద్యా వైద్య రంగాలకు. తీవ్రమైన నష్టం జరిగింది వివిధ రంగాలకు నిధులు కేటాయించటంలో వైఫల్యం జరిగిందని. ఈ బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు సంపన్నులకు పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా ఉందని సీపీఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు .ఈరోజు బస్సు స్టాండ్ సెంటర్ లో సీపీఎం ఆధ్వర్యంలో నిరసనగా బడ్జెట్ కాపీలను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 2025 -26 సంవత్సరాల గాను 50 లక్షల 65 345 కోట్లు కేటాయించినట్లు కనబడుతున్న. సామాన్య ప్రజలకు ఆహార భద్రత విధానానికి విద్య వైద్య రంగాలకు తగ్గింపులు కనపడుతున్నాయని అన్నారు. కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని గతంలో పట్టణాల అభివృద్ధి కోసం 30 వేల కోట్ల రూపాయలు 2024 బడ్జెట్లో కేటాయించగా కేవలం 14 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రధాన రంగాలైన వ్యవసాయ రంగం దాని మీద ఆధారపడి పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు ఈ బడ్జెట్లో రెండు లక్షల 5 వేల కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉంది కానీ కేంద్ర ప్రభుత్వం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారు దానిలో 25 వేల కోట్లు పాత బకాయిలు ఉన్నాయి .200 రోజులు పని కల్పించాల్సింది గాను కేవలం 60 -70 రోజులు మాత్రమే కొనసాగుతున్నది. రోజుకి 600 రూపాయలు చొప్పున కూలి వేతనం ఇవ్వాల్సింది ప్రస్తుతం 150 రూపాయలు 200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. దేశంలో 45 కోట్ల మంది ఉపాధి కార్మికులు ఉన్నారని వారి జీవన అభివృద్ధికి ఆర్థిక అభివృద్ధికి ఈ బడ్జెట్ తోడ్పడే విధంగా లేదని అన్నారు. వ్యవసాయ రంగంపై 65 శాతం దేశం ఆధారపడి ఉన్నది దేశ సంపదకు 16% వ్యవసాయరంగం ద్వారానే ఆదాయం వస్తుంది కానీ నిధులు కేవలం 1,71, 437 కోట్లు కేటాయించటం అత్యంత దారుణం వ్యవసాయ రంగాన్ని కుదించారు అన్నారు . మరోవైపు విద్యారంగానికి కేవలం 1,28,000 కోట్లు కేటాయించటం ఆరోగ్య రంగానికి 98,311 కోట్లు కేటాయించడం ఈ రంగాలపై ప్రభుత్వ చిన్న చూపు కనపడుతుంది విద్యా వైద్యం కార్పొరేట్ ప్రైవేటీకరణ అవుతున్నది. సందర్భంగా బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాల్సిన విద్యారంగానికి కేవలం ఒకటి పాయింట్ ఐదు శాతం మాత్రమే కేటాయించడం జరిగింది. సామాజిక రంగాల అభివృద్ధికి నిర్మాణం మంచినీటి సౌకర్యం గ్రామీణ పాండవులు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులను కేటాయించడంలో వైఫల్యం జరిగింది మరోవైపు కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలని 15 లక్షల కోట్ల ఆదాయం వచ్చే వాటిని కట్టబెడుతున్నారు. కార్పొరేట్ శక్తులు పది లక్షల కోట్ల పైన బకాయిలు వివిధ బ్యాంకులలో అప్పులు ఉన్నారు వారిని వసూల్ చేయాల్సిన ప్రభుత్వం అవి రద్దు చేయటం దుర్మార్గమైన చర్య సంపన్నులపై 30% పైగా పన్ను వేయాలి కానీ 20% మాత్రమే పన్ను విధిస్తున్నారు మరో ప్రజలపై 35 శాతం పన్నులు వేస్తున్నారు ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఆదాయంలో ఉంటూ కోట్లాదిమందికి అభివృద్ధికి దోహదం చేస్తున్న ఈ రంగంలో 100% ప్రైవేట్ పెట్టుబడులు సంస్థలు తీసుకురావాలని. 100% పెట్టుబడులు ఎఫ్డిఐలకు అనుమతిని ఇచ్చింది ఈ తప్పుడు విధానం కారణంగా ప్రభుత్వ రంగ ఎల్ఐసి దెబ్బతింటుంది లక్షలాదిమంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉన్నది దేశ సమైక్యతకు సార్వభౌమాధికారానికి భంగం కలిగించే చర్యని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మరిపెడ మండల నాయకులు బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, దొంతు మమత, కొండఉప్పలయ్య,దొంతు సోమన్న, భయ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవాణి స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా భారత్ నగర్ లో ని శ్రీవాణి స్కూల్ లో సరస్వతి అమ్మవారికి పూ జ ,గణపతి పూజ,కుంకుమార్చన,అక్ష రాభ్యాస కార్యక్రమాలు ఘనంగా ని ర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి హెచ్ సత్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వసంత పంచమి రో జున మా పాఠశాలలో అక్షరాభ్యాస కా ర్యక్రమాన్ని నిర్వహిస్తామని,చిన్నారు లకు అక్షరాభ్యాసం చేయిస్తే ప్రయోజకులవుతారని తల్లిదండ్రులకు నమ్మకం అన్నారు.విద్యార్థులకు పలకలు,పుస్త కాలు,పెన్నులు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పా ఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :**ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా మల్లికార్జున్,రమేష్,శ్రీని వాస్ లు ప్రమోషన్ పొందిన సంద ర్భంగా సోమవారం రోజు పోలీస్ కమి షనర్ కలిసి పుష్పగుచ్చాలు అందజేశా రు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ సందర్భంగా పోలీ స్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శా ఖలో పదోన్నతులు మరింత బాధ్యత ను పెంచుతాయని అన్నారు.పదోన్న తులు పొందిన పోలీస్ సిబ్బంది రె ట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు,గౌరవ మర్యాదలు లభి స్తాయని తెలియజేశారు.హెడ్ కానిస్టే బుల్ గా ప్రమోషన్ రావడంతో ఆనం దం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్,రాష్ట్ర పోలీసు సంఘం ఉ పాధ్యక్షులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గంట రవికుమార్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన గంట రవికుమార్ ను గజమాలతో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహారాములు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనందున పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం మండలాల అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు యువమోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్ధ శాతాబ్దం... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ సాక్ష్యం:** జెపిఎన్ రోడ్ మహాభూబియా హై స్కూల్ లో 1974-75 సంవత్సరం లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మడికొండ కరిష్మా ఫంక్షన్ హల్ లో కుటుంబ సభ్యులతో కలుసుకొని ఆనందాన్ని పంచుకొన్నారు... పదవ తరగతి 50 ఏళ్ల క్రితం పూర్తి చేసుకొని ఈరోజు దాదాపు 50 మంది విద్యార్థులు కలుసుకోవడం మరియు ఇద్దరు ఉపాధ్యాయులను సన్మానం చేయడం సంతోషం అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు పాషా విద్యా ర్థులు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా దేవేందర్ రెడ్డి నాగేశ్వరావు నాగేంద్ర బాబు వెంకట స్వామి భవాని శంకర్ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల ఫిబ్రవరి 03(సాక్ష్యం);** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్,కురుపటి లింగయ్య, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను,పాకాల దినేష్,మర్రి రమేష్, గుత్తా రవీందర్ రెడ్డి,పందుల గోపాల్ మేడబోయిన శ్రీను,బోయ స్వామి,మాజీ వార్డు మెంబర్ వెలిమినేటి హరీ ప్రసాద్ రెడ్డి, నడిమిపల్లి నర్సింహా,వేముల లింగయ్య,మందుగుల కుమార్,మాదగోని నరేష్,జనపాల రాము, కోరబోయిన విజయ్,జిట్టగోని నరేష్,పాకాల అయిలయ్య, కోరబోయిన లక్ష్మయ్య,కోనేటి నర్సింహ పాలుగొన్నారు.

## లక్షడప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలి



* ఎమ్మార్పీఎస్ తాళ్ల ఊకలు గ్రామ అధ్యక్షులు తప్పెట్ల వెంకన్న (చిన్న)

సాక్ష్యం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రతినిధి (శ్రీశైలం దేవరశెట్టి) లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ తాళ్ల ఊకల్ గ్రామ అధ్యక్షుడు తప్పెట్ల వెంకన్న (చిన్న) పిలుపునిచ్చారు. సోమవారం మరిపెడ మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నాడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కదం తొక్కి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ఊకల్ గ్రామ ఉపాధ్యక్షులు తప్పెట్ల మధు,తప్పెట్ల సుధాకర్, తప్పెట్ల సోమయ్య, సీమ వెంకన్న, ఇరుగు సోమయ్య, ఇరుగు లక్ష్మయ్య, తప్పెట్ల మల్లయ్య, తప్పేట్ల జానీ,తప్పెట్ల బిక్షం మిడతపల్లి మురళి, లంజపెల్లి వెంకటేష్, లంజపెల్లి వెంకన్న,తప్పెట్ల అవిలమ్మ, తప్పెట్ల నిర్మల, తప్పేట్ల ఆరెమ్మ, మంగళంపెల్లి రాములమ్మ, తప్పెట్ల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం దొంగతనం కేసు చేధించిన వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు



* నిందితుని నుండి నగదు, బంగారం స్వాధీనం

వేములపల్లి సాక్ష్యం ప్రతినిధి: వేములపల్లి గ్రామానికి చెందిన కోల కల్పన అను మహిళ భర్త రామకృష్ణ గత కొన్నిసంవత్సరాలక్రితం చనిపోగా తన ఇద్దరి ఆడ పిల్లలను హైదరాబాద్ లో చదివించుకుంటూ తన ఇంట్లో పిండి మిల్లు నడుపుకుంటుజీవితం కొనసాగిస్తుండగాగత నెల 2వ తారికునసదరు కల్పనకు ఆరోగ్యం బాగలేక పోవడం తోనాగర్ కర్నూల్లోని తన తల్లి గారింటికి వెళ్లింది. ఆ సమయంలో తన బంగారు వస్తువులను మరియు కొంత నగదును ఆమె ఇంట్లోని బీరువలో దాచిపెట్టి వెళ్లిగా తిరిగి వచ్చేసరికి ఇంట్లో నగలు బంగారం లేకపోవడం స్థానిక పోలీస్ స్టేషన్లోకేసు నమోదు చేసినట్లు తెలిపారుసదరు బాధితురాలుతెలిపిన అనుమానితులపై విచారణ లో భాగంగామిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ వీరబాబు ఆధ్వర్యంలోవేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు బృందం విచారణ లో ఇంటికి ఎదురుగా ఉండే నరేష్ తండ్రి వైకుంఠం అనేవ్యక్తిరాత్రి సమయంలో ఇంట్లోకి వెళ్ళి మెయిన్ తలుపు తిమ్మిదీలు విడదీసి ఇంటి లోపటికి వెళ్ళి సదరు కల్పన తన బీరువలో దాచిన బంగారు వస్తువులు మరియు ఇరవై వేలనగదును తీసుకొని వెళ్ళినట్లుఆ బంగారు వస్తువులను తన ఇంట్లో సబ్జామీద వారి కుటుంబ సభ్యులకు తెలియకుండా దాచిపెట్టి. నగదు తీసుకొని వెళ్ళి, హైదరాబాద్, తిరుపతి మరియు నల్లగొండలో తిరిగి వాటిని ఖర్చుపెట్టుకొని నిన్న మరలా తన ఇంటికి వచ్చి ఎవరికీ అనుమానం రాకుండా తన ఇంట్లో దాచిపెట్టిన పై బంగారు వస్తువులను తన తీసుకొని సూర్యపేటలో అమ్మేటకు వెళుతు శెట్టిపాలెం క్రాస్‌రోడ్ వద్ద అనుమానాస్పదముగా నిలబడి ఉండగాసోమవారం ఉదయం 10:00 గంటల సమయంలో వేములపల్లి పోలీస్ వారు పట్టుబడి చేసి విచారించగాతాను చేసిన దొంగతనం గురించి ఒప్పుకొని నిందితుని నుండిబంగారంచంద్రహారం అందాజ 1.6 గ్రాములు, రెండు చేతి వ్రేలు ఉంగరాలు ఒక్కొక్కటి 6 గ్రాములు, 4 గ్రాముల చెవి దిద్దులు,ఒక స్మార్ట్ ఫోన్అప్పగించాడు.

## అజంజాహి మిల్లు భూముల కబ్జాపై మావోయిస్టు లేఖ





ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ అజాం జాహి మిల్లు కార్మికులకు సంబంధించిన భూములను కొత్త మంది వ్యక్తులు అమ్ముకున్నారంటూ జయశంకర్ ,మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్ పేరుతో లేఖ విడుదలైంది. హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, వరంగల్ వాసి సుద్దాల నాగరాజు మిల్లుకు సంబంధించిన కార్మిక భవనం, భూమి విషయంలో తప్పుడు పత్రాలు సృష్టించారని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. ఆ పత్రాలతో కార్మికుల భూమిని ఓంనమశ్శివాయ అనే వస్త్ర వ్యాపారికి అమ్మేశారని ఆరోపించారు.అజాం జాహి మిల్లుకు సంబంధించిన భూములు, భవనంతోపాటు విలువైన డాక్యుమెంట్లను సైతం అమ్మేశారని ఆరోపించారు.వరంగల్‌కు చెందిన సుద్దాల నాగరాజు అసంఘటిత కార్మిక సంఘం పేరుతో చలామణి అవుతూ అక్రమంగా ఆస్తులు కూడబెట్టాడని ఆగ్రహించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అజాం జాహి భూముల కబ్జాదారులను శిక్షించకుండా కొమ్ముకాస్తోందంటూ మండిపడ్డారు. పోలీసులకు కార్మికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కబ్జాదారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఆ భూమిని తిరిగి కార్మికులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు కార్మికుల పోరాటానికి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. కాగా రాజకీయ, వ్యాపార వర్గాల్లో మావోయిస్టుల లేఖ కలకలం రేపుతోంది.

## ప్రజావాణికి 141 ఫిర్యాదులు...



నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 03 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 141 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు.

ఈ సందర్భగా డీ-వార్మింగ్ డే ను పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్రప్రభుత్వం వివక్షపై పోరాటం..





*రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూయించడం తగదని, దీనిపై కాంగ్రెస్ పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ కు నామ మాత్రపు కేటాయింపులు లేకపోవడం పట్ల జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన దిష్టి బొమ్మ దగ్ధం - నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ, రాష్ట్రం నుండి ప్రజలు పన్నులు రూపేణా కేంద్రానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే, రాష్ట్రానికి వాటాగా రావాలిసిన నిధులను కూడా కేటాయించక పోవడాన్ని తప్పు పట్టారు. ఇది పూర్తిగా బిజెపి తన రాజకీయ ప్రయోగాలకోసం రూపొందించిన బడ్జెట్ లాగా ఉందని దుయ్యబట్టారు. బిజెపి తమ మిత్ర రాష్ట్రాలకు ఎక్కువ నిదులు కేటాయించి, సమీపం లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డుకు, రింగ్ రైల్ కు, మూసీ పునరుజ్జీవానికి, మెట్రో రైలు విస్తరణకు, కొత్త రైల్వే లైన్ లకు, జాతీయ రహదారులు తదితర వాటికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో కలిపి 6 గురు బిజెపి ఎం.పి.లు ఉన్నారని వాళ్ళు కనీసం నోరు మెదపకపోవడం శోచనీ యం అన్నారు. రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని చకిలం డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించే దాకా కాంగ్రెస్ పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని, కేంద్రం ఈ విధంగా రాష్ట్రాల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదని చకిలం రాజేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అంజద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్, అబ్దుల్ రహీం, బైరు శైలేందర్, దారావత్ వీరన్న నాయక్, కుమ్మరికుంట్ల వేణు, బేగ్, జావేద్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, రుద్రంగి రవి, శబరీ నాథ్, బచ్చలికూర శ్రీనివాస్, అన్నమయ్య రాము, ఇస్రార్ అహ్మద్, చెరుకు రాము, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లయ్య, జమాండ్ల సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి శంకర్ రెడ్డి, గునగంటి సైదులు, రాపర్తి శ్రీనివాస్, పిడమర్తి ఉపేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు వేములకొండ పద్మ, దివ్య,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గందరగోళంగా తెలంగాణ కుల గణన సర్వే

* బీసీలను అణచివేసే దొంగ గణాంకాలు అంగీకరించము
* సమగ్ర సమీక్ష జరపాలి
* ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ చిరంజీవి



మిర్యాలగూడ డివిజన్, ఫిబ్రవరి 03(సాక్ష్యం న్యూస్): ఉమ్మడి నల్గొండ జిల్లా బిసి రాజ్యాధికార సమితి కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి మిర్యాలగూడలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్ర భుత్వం ప్రకటించిన కులగలను సర్వే ఫలితాలు తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గిందని చూపడం పై ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52 శాతం గా ఉన్నట్టు పేర్కొన్నారు ప్రస్తుతం కుల గణనలో బీసీల జనాభా 46. 25 శాతం చూపించేంది ఏమిటదని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, ఓసి,ల జనాభా పెరుగుదలతో బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటదని ప్రశ్నించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లు సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు. బీసీ జనాభాను ఈ సర్వేలో తప్పుడు తడకలుగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంఖ్యలు తక్కువగా చూపించి వారి రాజకీయ హక్కులను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన మండిపడ్డారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి పూర్తి పారదర్శకతతో నిజమైన ఘనంగాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్‌టిఐ సమాచార హక్కు ప్రచార్ సమితి 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరకొండ: నేరేడుగోమ్ము: సాక్ష్యం న్యూస్: ఫిబ్రవరి 3 నేరేడుగోమ్ము మండల అధ్యక్షులు నారమోని హరీష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2005 పారిదర్శకత జవాబు దారితనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందిని ఆయన అన్నారు ప్రజాస్వామ్య పాలన బలోపేతనం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టమే సమాచార హక్కు చట్టం 2005 అని అన్నారు ప్రభుత్వ అధికారులను జవాబు దారీగా ఉంచడానికి ఇది శక్తివంతమైన సాధనంలా ఉంటుందని వారు తెలియజేశారు , ఈ సందర్భంగా సాక్ష్యం రిపోర్టర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అవినీతిపై బ్రహ్మాస్త్రం అని కమిటీ సభ్యుల తో తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేరేడుగుమ్ము మండల అధ్యక్షులు నారమెని హరీష్ యాదవ్ నేరేడుగోమ్ము మండల ఏఓ రాజు .మండల కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు, సాక్ష్యం రిపోర్టర్, ధనరాజ్ యాదవ్. గెలమూని అంజి యాదవ్ వివిద గ్రామ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన గురుకుల ఆరుగురు విద్యార్థులు..



* 10 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు..

కోదాడ ఫిబ్రవరి 3 (సాక్ష్యం) కనపడకుండా పోయిన ఆరుగురు గురుకుల విద్యార్థులను కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ మండలం దొరకుంట ఆవాస గ్రామమైన నెమలిపురి ఎస్సీ బాలురు గురుకుల పాఠశాల నుండి పదవ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని పాఠశాల నిర్వహకులు ఆదివారం రాత్రి పోలీసులకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తోటి విద్యార్థుల నుండి ఉపాధ్యాయుల నుండి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాత్రి నుండి పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించడంతో, విజయవాడ రైల్వే స్టేషన్ లో ఉన్నారని సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు సమాచారం అందిన నేపథ్యంలో చేరుకొని ఆరుగురు విద్యార్థులను పట్టుకొని స్టేషన్కు తీసుకువచ్చారు. పూర్తిస్థాయిలో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లుగా ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుండి వెళ్లిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు...

### ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం: ప్రిన్సిపల్ ఝాన్సీ ..

హాస్టల్లో ఉండేటటువంటి విద్యార్థులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూనే ఉన్నాం. ఎవరిని మందలించలేదు. ఆరుగురు విద్యార్థులు అనుకొని బయటకు వెళ్లారు. వారు వెళ్ళిన దగ్గర నుంచి పోలీస్ కంప్లైంట్ చేసి పోలీసుల సహకారంతోటి అన్నిచోట్ల వెతుకుతూనే ఉన్నాం. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు విజయవాడలో ఉన్నారని తెలియడంతో పోలీసుల సహాయంతో వారిని అక్కడి నుంచి తీసుకొని వచ్చాం. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం... ఇదిలా ఉండగా ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల తప్పేమీ లేదని మేమే అనుకొని అందరం కలిసి బయటకు వెళ్ళమంటూ విద్యార్థులు పేర్కొనడం గమనర్హం.

## వస్త్ర వ్యాపారంలో రాణించాలి

* భద్రకాళి టెక్స్ టైల్స్ ప్రారంభం
* మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు



కోదాడ ఫిబ్రవరి 3 (సాక్ష్యం) వస్త్ర వ్యాపారంలో రాణించాలి అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంసంగ్ ప్లాజా పక్కన ఏర్పాటు చేసిన భద్రకాళి టెక్స్ టైల్స్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రోప్రైటర్లు రామడుగు శ్రీనివాసరావు, రామినేని భాస్కరరావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో సరసమైన ధరలకే బ్రాండెడ్ వస్త్రాలను అమ్ముతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.



## మన్నెం శంకర్ కుటుంబానికి సతీష్ చేయూత

* కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న మన్నెం శంకర్
* పుట్టిన రోజు సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేసిన సతీష్

చిట్యాల ఫిబ్రవరి 03 (సాక్ష్యం); చిట్యాల పట్టణ కేంద్రం 12వార్డుకి చెందిన మన్నెం శంకర్ గత కొంత కాలంగా కండరాల క్షీణత వ్యాధితో (మాస్కులర్ డిస్ట్రోఫియా) బాధపడుతున్నాడు. శంకర్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న చిట్యాల లయన్స్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంభంపాటి సతీష్ తన జన్మదినం సందర్భంగా 100 కేజీల బియ్యాన్ని నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేసి మానవత్వం చాటుకున్నాడు. ఇబ్బందులు పడుతున్న నిరుపేద ప్రజలకు సాయం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్, కార్యదర్శి నరసింహ గౌడ్, కోశాధికారి శ్రీకాంత్, పాటి మాధవరెడ్డి ఏర్పుల పరమేష్ పొన్నం లక్ష్మయ్య గంగాపురం భాస్కర్ పాల్గొన్నారు.



## కులగణన నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి



ముప్కాల్, సాక్ష్యం, ఫిబ్రవరి 3 : సమగ్ర కులగణన- 2024 సంవత్సర కాలంలో నిర్వహించిన ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే తమ తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ముప్కాల్ ఎంపీడీవో నరేష్ ఆనంద్ ను కలిసి తమ విన్నపాన్ని విన్నవించారు. సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం సరికాదన్నారు. రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని, అదేవిధంగా సర్వే చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ లు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రెండు,మూడు రోజుల్లో ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు రఘు, ప్రభాకర్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## బిసిటియు మద్దతు మల్క కొమరయ్య కే



* మాడవేడి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షులు, బిసి ఉపాధ్యాయ సంఘం.

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి3 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ హోటల్ లో బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లకై, బిసి లకు క్రమిలేయర్ విదానం రద్దు కొరకై, బిసి లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కై, కరీంనగర్ ఉపాధ్యాయ ఎం ఎల్ సి అభ్యర్థి గా పోటీ చేస్తున్న విద్యావేత్త మల్క కొమరయ్య కు బిసిటియు మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి అభ్యర్థి మల్క కొమరయ్య, రెంజర్ల నరేష్, బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాల కృష్ణ, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, బిసిటియు నాయకులు కొట్టాల రామకృష్ణ, కొట్టూరు రమేష్, శంకర్ రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్



పాలకుర్తి, ఫిబ్రవరి 03,(సాక్ష్యం): సోమవారంపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని వారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాలకుర్తి ప్రెస్ క్లబ్(రి.నెం259/2024) అధ్యక్షులు గూడూరు లెనిన్ పా ల్గొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలకుర్తిలో ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత ను ఎమ్మెల్యే కు వివరించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారది గా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తున్న పాలకుర్తి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు ఖాళీ స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి పాలకుర్తి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, తోడేటి ఆంజనేయులు, వాసు,కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

* కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్



బచ్చన్నపేట, పిబ్రవరి 03 (సాక్ష్యం): అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. సోమవారం బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని అన్నారు. సీఎం రేవంతరెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన కార్డు, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ జట్టు సిద్ధం...



ముప్కాల్, సాక్ష్యం, ఫిబ్రవరి 3: మంగళవారం రోజు నుండి అదిలాబాద్ జిల్లాలో జరిగే సీనియర్ పురుషుల ఇంటర్ డిస్టిక్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలకు 12 మంది క్రీడాకారులను సెలెక్షన్స్ చేయడం జరిగిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు కొత్తపల్లి రవి తనవంతు ప్రయత్నంగా క్రీడా దుస్తులను అందజేశారు. కొత్తపల్లి రవికి స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు నును గొండ అంజయ్య, పిడి రాజ్ కుమార్, నాయకుడు సంతోష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిద్ద రమేష్, కార్యదర్శి నేర నర్సయ్య, ఊషూ క్రీడా జిల్లా అధ్యక్షులు ఏలేటి గంగాధర్, బద్దం నర్సారెడ్డి, ముస్కు నర్సయ్య, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మోతె గంగారెడ్డి, చైతన్య యువజన సంఘం సభ్యులు గద్దల గంగారాం, కనకయ్య, కొమ్ముల నర్సయ్య, సంజీవ్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

## పథకాల్లో అర్హులైన జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి

* ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలి
* టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్



జనగామ, ఫిబ్రవరి 03 (సాక్ష్యం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్‌జేయూ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలపై కమిటీ సభ్యులు కలెక్టర్‌కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో దాదాపు 200 మంది వరకు వర్కింగ్ జర్నలిస్టులు ఉన్నారని, వీరంతా పేద, మధ్యతరగతికి చెందిన వారేనని పేర్కొన్నారు. జర్నలిజం మీద ఉన్న మక్కువతో ఈ వృత్తిలోకి వచ్చి ఎన్నో కష్ట నష్టాలకోర్చి నిత్యం విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల్లో చాలా మందికి సొంత ఇండ్లులేక అద్దె గృహాల్లో ఉంటున్నారని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులపై ప్రతి జర్నలిస్టులు మొదటి ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ రిజ్వాన్ బాషా సైతం సానుకూలంగా స్పందించినట్టు నరేందర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన జనగామలో ఇప్పటివరకు జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదని విచారకరం అన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. అప్పటివరకు కలెక్టరేట్ లోని ఏదైనా ఖాళీగా ఉన్న గదిని ప్రెస్ క్లబ్ కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యాటన సందర్భంగా రెండు పార్టీల ఘర్షణలో గాయపడిన టీవీ 9 జర్నలిస్ట్ ఉపేందర్ విషయాన్ని కలెక్టర్‌కు వివరించడంతో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిచర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి కొన్నె ఉపేందర్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు చెల్లోజు నవీన్ చారి రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి



ఏమార్పీస్ జిల్లా ఇన్చార్జి సుధాకర్...

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 3 : ఒంటరి మహిళల స్థితిగతులపై కలెక్టరేటివ్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు ఉండటానికి ఇల్లు లేక తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్న గూటికి గదిలేని అభాగ్యులందరూ తెలంగాణ జిల్లాలో అన్నిటికంటే వీడి పరిశ్రమ పెద్దది పాలిడిచిన పసితల్లి బీడీలు చుట్టేది ప్రాణ వెలిసే ముసలి తల్లి బీడీలు కట్టేది అన్ని అంతరించిన తరుణంలో కూలి పని చేసుకుని పట్టణం పిల్లలకు పెడదాము అనుకుంటే ఆ కూలి పని కూడా దొరకటం లేదు ఎందుకంటే బీడీల తర్వాత వ్యవసాయమే కాబట్టి వ్యవసాయ రంగంలో అన్ని మిషన్లు వచ్చినాయి నా కనీసం నాట్లు వేసుకుందాము అనుకున్న విహార్ నుంచి మగవాళ్ళు వచ్చి ఆడోళ్ళ నోట్లు మట్టి కుడుతున్నారు ఏ పని దొరకక హోటల్లో గోల్డ్ తోముతూ మరి రోడ్లమీద రొట్టెలు చేస్తూ తమ పిల్లలను సాదుకుంటున్నాం కనుక ఇకనైనా ప్రభుత్వం గుర్తించి మా ఒంటరి మహిళలకు 35 కిలోల రేషన్ బియ్యాన్ని ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాం 35 కిలోలు ఇచ్చేదాకా మా ఉద్యమం పోరాడుతూనే ఉంటుంది వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యను చేపట్టాలని కలెక్టర్ గారిని కోరుతున్నాను వీటి కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూసాన్ అక్క నగర అధ్యక్షుడు మల్ల మారి సుధాకర్ విమల నూతన యువ అధ్యక్షుడు శ్రీకాంత్ పద్మ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జైల్‌లో చేనేత మిషన్ల ప్రారంభం



జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా



నిజామాబాద్ క్రైం, సాక్ష్యం, ఫిబ్రవరి 3: జిల్లా కేంద్రంలోని సారంపూర్ లోని జిల్లా జైలులో చేనేత మిషన్లను జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ ఈ చేనేత యూనిట్ ద్వారా 26 మంది ఖైదీలతో 13 చేనేత మిషన్ల ద్వారా బట్టలను తయారు చేయిస్తామన్నారు. ఇందులో క్లాత్, టవల్స్, నాపికిన్స్, బెడీట్లను తయారు చేస్తామన్నారు. వీటిని ఖైదీలతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. వరంగల్ జైలులో చేనేత యూనిట్ను మూసివేసిన తర్వాత వీటికి సంబంధించిన మిషన్లును చర్లపల్లి జైలుకు తరలించినట్లు చెప్పారు. 2021లో నిజామాబాద్ జైలు అప్గ్రేడ్ అయిన తర్వాత ఇక్కడ స్టీల్ ఇండస్ట్రీస్, ప్రింటింగ్ ప్రెస్, టైలరింగ్, ఫినాయిల్ వంటి యూనిట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పుడు చేనేత యూనిట్ను ప్రారంభించామన్నారు. తర్వాత జిల్లా జైలులో ఉన్న వసతులను పరిశీలించి, ఖైదీల వివరాలను జైలు సూపరిండెంట్ ఆనందరావును అడిగి తెలుసుకున్నారు.జైలుకు అనుబంధంగా ఉన్న కామారెడ్డి సబ్ జైలును జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా విజిట్ చేసి జైలులోని వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీఐజీ ఎం. సంపత్, నిజామాబాద్ ఇంచార్జ్ సింధుశర్మ, ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్, జైలర్ రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం



* కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి
* కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్

ఫిబ్రవరి 03, బచ్చన్నపేట (సాక్ష్యం) బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. బచ్చన్నపేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణపై కేంద్రం విద్వేషం చూపుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం మోడీ బడ్జెట్లో తెలంగాణను చిన్నచూపు చూడడమే కాకుండా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను నిరాశపరిచారని అన్నారు. కేంద్ర మంత్రులు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించి వారి మంత్రి పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీ, బీహార్ ఎలక్షన్ల కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్టుగా ఉందని తెలంగాణ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం చూపిస్తున్న వివక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని వారు అన్నారు. కొన్ని రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులు అందిస్తే వికసిత భారత్ ఎలా సాధ్యమని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు మహాత్మ చారి, సిద్దేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాస పేట రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి దాచేపల్లి రాజయ్య, నీల రమేష్, సురేందర్ రెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, బాల్ని రాజేష్ , తిరుపతి రెడ్డి ,అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

## టీవీ 9 జర్నలిస్టు ను పరామర్శించిన టీఎస్‌జేయూ జిల్లా కమిటీ

జనగామ, ఫిబ్రవరి 03 ( సాక్ష్యం): జనగామ మండలం ఎర్రకుంట తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన కవరేజీకి వెళ్లి అక్కడ జరిగిన ఘర్షణలో గాయపడిన టీవీ 9 జర్నలిస్ట్ కాసాని ఉపేందర్‌ను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్ తో పాటు కమిటీ బాధ్యులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపేందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయనపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌జేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, గౌరవ సలహాదారు చీల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గుడికందుల కృష్ణ, గంగిశెట్టి మహేష్ కుమార్, చిటుకుల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు



చెల్లోజు నవీన్ చారి,రమేష్ యాదవ్, గన్ను కార్తీక్, ఓంకార్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్...



నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 03 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సుల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేసిన ఎమ్ఎ హకీమ్



కోటగిరి,పోతంగల్ ఫిబ్రవరి 3, సాక్ష్యం న్యూస్. పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సామజిక సేవకరత ఎమ్ఎ హకీమ్ సోమవారం మైక్ సెట్ అందా చేశారు. పాఠశాలలో జరిగే పలు కార్యక్రమాలకు ఈ మైక్ సెట్ ఎంతో ఉపయోగపడుతుందని ఉపాద్యాయులు అన్నారు. ఈ సందర్భంగా అయనకు అయన చేస్తున్నా సేవలకు గుర్తింపుగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏజద్ ఖాన్, హెచ్ఎం ముజాహిద్ హుస్సేన్, షేరు, రాములు,సజ్జత్, చాంద్ పాషా, దేవి సింగ్, వలియోద్దీన్, బలరాం, బిక్య తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి



ముప్కాల్, సాక్ష్యం, ఫిబ్రవరి 3 : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి మొండిచేయి చూపడంతో సోమవారం రోజు ఉదయం ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు.. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ల దిష్టిబొమ్మలను మండల కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా రవి, కిసాన్ ఖేత్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్, ముస్కు ముత్తెన్న, రాజ్ కు మార్, యూత్ అధ్యక్షులు ధనుష్ యాదవ్, శ్రీకాంత్, లోక సుభాష్, ప్రశాంత్, డిష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సాక్ష్యం

హైదరాబాద్
సోమవారం, 04 ఫిబ్రవరి 2025



## విమానం రెక్కల్లో మంటలు..తప్పిన ముప్పు

వాషింగ్టన్,ఫిబ్రవరి3(సాక్ష్యం): విమానం టేకాఫ్ అవుతుండగా అకస్మాత్తుగా దాని రెక్కల్లో మంటలు చెలరేగిన సంఘటనా జార్జిబుష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. హ్యూస్టన్ నుంచి న్యూయార్క్ వెళ్లే యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానం టేకాఫ్ అవుతుండగా ప్రమాదం జరిగింది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై విమానం అత్యవసర తలుపులు తెరవడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు , ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని హ్యూస్టన్ ÷ర్ డిపార్ట్ మెంట్ తెలిపింది.ప్రమా సమయంలో విమానంలో మొత్తం 104 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు సమాచారం. వెంటనే ఎయిర్ పోర్టులోని అగ్నిమాపక వాహనాలు మంటలను ఆర్పివేశాయి.

## రాజస్థాన్‌లో మతమార్పిడి నిరోధక చట్టం

### నేడు అసెంబ్లీ ముందుకు రానున్న బిల్లు
### కఠిన చర్యలకు ఉపక్రమించిన బిజెపి ప్రభుత్వం

జయపుర,ఫిబ్రవరి 3(సాక్ష్యం): బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు రాజస్థాన్‌లోని భజన్ లాల్ శర్మ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. అందుకోసం బడ్జెట్ సమావేశాల వేదికగా రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025)ను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చించి ఆమోద ముద్ర వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే గతేడాది అంటే 2024, నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదించింది. మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకోన్న వారు.. దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలిపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు చోటు చేసుకొంటున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నిరోధించేందుకు రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు చేపట్టనుంది. ఓ వేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత మార్పిడులకు పాల్పడితే.. రెండు నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. 25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. బలవంతపు మతమార్పిడులకు అడ్డుపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ అయితే రాష్ట్రంలో జోరందుకుంది. ఇక ఈ మత మార్పిడి నిరోధక బిల్లుపై రాజస్థాన మంత్రి కె.కె.బిష్ణోయ్ మాట్లాడుతూ.. లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా మన్నారు. తద్వారా అమాయక బాలికలను ప్రలోభపెట్టడాన్ని ఆపవచ్చని ఆయన పేర్కొన్నారు. గతేడాది రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ.. తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక ప్రకటన చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం అక్రమ మతమార్పిడికి అడ్డుకట్ట వేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సీఎంవోలో జరిగిన కేబినెట్ భేటీలో ప్రేరేపరించండం లేదా మోసం చేసి మత మార్పిడులు జరిగే ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు అసెంబ్లీలో రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించామన్నారు. ఒక వ్యక్తి చట్టవిరుద్ధ మత మార్పిడి కోసం వివాహం చేసుకోంటే.. అది చెల్లదని ప్రకటించే హక్కు కుటుంబ కోర్టుకు ఉంటుందని సీఎం వివరించారు.

## అయోధ్యలో వసంతపంచమి రద్దీ

### భారీగా తరలివచ్చిన భక్తులు

అయోధ్య,ఫిబ్రవరి 3(సాక్ష్యం): అయోధ్యకు భక్తులు పోటెత్తారు. వసంత పంచమిని పురస్కరించుకొని రామ మందిర సందర్శన కోసం భక్తులు తరలివచ్చారు. భక్తుల రాకతో అయోధ్యా నగరి రద్దీగా మారింది. అయోధ్య రాముడి దర్శనానికి గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నారు. మరోవైపు వసంత పంచమి



సందర్భంగా బాల రాముడు పసుపు దుస్తుల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇదిలా ఉండగా.. వసంత పంచమి నాడు అవధ్‌లో హోలీ వేడుకలు ప్రారంభమయ్యాయి. సాధువులు, భక్తులు ఉత్సాహంగా హోలీ ఆడారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు సైతం భక్తులు పోటెత్తుతున్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని త్రివేణీ సంగమం (÷సతిలనితి ÷ాజీనిణజీప)లో అమృత స్నానాలకు భక్తులు పోటెత్తారు. చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు నాగా సాధువులు, స్వామీజీలు, అఖాడాలు భారీగా తరలివచ్చారు. సోమవారం తెల్లవారుజాము నుంచే చలినిసైతం లెక్కచేయకుండా పుణ్యస్నానాలు చేస్తున్నారు. కుంభమేళాకు వచ్చిన భక్తులు అటు నుంచి అయోధ్యకు వెళ్తుండటంతో అక్కడ భక్తుల రద్దీ నెలకొన్నట్లు రామజన్మభూమి ఆలయ ట్రస్ట్ తెలిపింది.

## లావణ్య, రాజ్ తరుణ్‌ల వివాదం

### కేసులో నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయి అరెస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం): లావణ్య రాజ్ తరుణ్ ల వివాదం ఆ మధ్య టాలీవుడ్ లో తీవ్ర దుమారం రేపిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. రాజ్ తరుణ్ తనతో విడిపోవడానికి కారణం మస్తాన్ సాయి అని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లావణ్య పేర్కొంది. పలువురు అమ్మాయిలతో ప్రైవేట్ గా ఉన్న సమయంలో వీడియోలు రికార్డ్ చేసినట్లు మస్తాన్ సాయిపై ఆరోపణలు ఉన్నాయి.ప్రైవేట్ గా గడిపిన వీడియోలతో మస్తాన్ సాయి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తనకు చెందిన కొన్ని వీడియోలను మస్తాన్ సాయి రికార్డ్ చేశాడని పేర్కొన్న లావణ్య.. వీడియోలను పోలీసులకు అందజేసింది. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ లో 200 వీడియోలకు పైగా ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. గతంలో వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యాడు మస్తాన్ సాయి. అంతే కాకుండా గతంలో ఏపీలో కూడా డ్రగ్స్ కేసులో మస్తాన్ సాయిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి మస్తాన్ సాయి అరెస్టుతో మళ్ళీ తెరపైకి వచ్చిన లావణ్య రాజ్ తరుణ కేసులో ఇంకెలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

## ఎన్నికల కమిషన్ జారీ చేసే నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా కలెక్టర్, వరంగల్ - ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

నల్గొండ పిబ్రవరి 03(సాక్ష్యం న్యూస్): వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ






ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించి వివిధ మాధ్యమాల ద్వారా జారీ చేసే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ – ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసీ) మీడియా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం సి ఎం సి ద్వారా ప్రతిరోజు వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వ్యతిరేక వార్తలు, అనుకూల వార్తలు తదితర వాటిని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతిని జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి చెల్లింపు వార్తలకు అవకాశం ఇవ్వకుండా చూడాలని కోరారు. అలాగే మీడియా సెంటర్ ద్వారా ప్రతిరోజు ఎన్నికలకు సంబంధించిన వార్తలను ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా కు చేరవేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసే నియమ, నిబంధనలను రాజకీయ పార్టీలతో పాటు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. పోలింగ్ ముందు విధించే సైలెన్స్ పీరియడ్ లో సైతం నిబంధనలు అన్నింటిని పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఎంసీఎంసి సభ్యులు కోటేశ్వరరావు, ఎంసీఎంసీ సభ్యులు శేషాచార్యులు, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలను జయప్రదం చేయాలి: రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 03 )
నేడు, రేపు భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం పట్టణంలోనీ బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కళ ప్రదర్శన






నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలోని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు గుర్తించాలని అన్నారు ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గారు గుర్తించాలన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ రూ 7500 కోట్లకు పైగా బకాయిలు ఉ న్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడిచిన నేటికీ చెల్లించకపోవడం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెను భారంగా మారిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలలో, విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి పోరాడాలని అన్నారు.ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగనున్నామని అన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం నేడు ,రేపుబీభద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ, ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న ముసాయిదా ఫెడరల్ స్ఫూర్తి కి అత్యంత ప్రమాదకరమన్నారు. యూనివర్సిటీల వీసీల నియామకం కూడా కేంద్ర ప్రభుత్వమే చేపడుతూ ఉండటం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అందుకు ఐక్య పోరాటాలు అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో ఎలుకం వెంకటేష్ ,స్వయం రాము ,నూప వాసం బుచ్చిరాజు ,మడకం వీరస్వామి, మిరప జయమ్మ ,లాలమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి...


నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 03 :
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంను కలెక్టర్, జిల్లామెజిస్ట్రేట్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులందరూ ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారినీ , జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మరియు వివిధ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ఫిబ్రవరి 10 వ తేదీన జిల్లా వ్యాప్తంగా 1 –19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్ , బి.సి వెల్ఫేర్ , మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో మరియు హాస్టల్స్ లో మతపరమైన పాఠశాలలు మరియు కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించబడుతుంది అని తెలియ జేశారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని తెలియజేసీ, పాఠశాల ప్రార్ధన సమయంలో మరియు, ఎస్ఎంసి సమావేశాల్లో, అంగన్వాడి మదర్స్ కమిటీ సమావేశాల్లో, న్యూట్రిషన్ డే కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కలిగించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు మరియు కళాశాలల్లో కూడా ఈ అల్బెన్డజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్రీ మేడం గారు మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యానికి మంచిదని, ఈ మాత్ర వల్ల నులిపురుగులను, రక్తహీనతను నిర్మూలించి ,పోషకాహార గ్రాహ్యతను, ఏకాగ్రతను, హాజరు శాతాన్ని పెంచుతుందని , అన్ని పాఠశాలల్లో చేతుల శుభ్రతపై మరియు వీధుల్లో దొరికే చిరుతిళ్లను తినకుండా నిషేధించాలని, భోజనం చేసిన తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి నమిలి తీసుకో నే విధంగా ,ప్రార్థన సమయంలో అవగాహన కలిగించాలని,ఎవరైనా పిల్లలు అనారోగ్యం కారణంగా కానీ మరి ఏ ఇతర కారణాల వల్ల ఐన అల్బెన్డజోల్ మాత్రలు ఫిబ్రవరి 10 వ



తారీఖున వేసుకోనట్టయితే మాప్ అప్ డే నాడు అనగా ఫిబ్రవరి 17 వ తారీఖున తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా 100% విద్యార్థులు ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకునేలా బాధ్యత తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు వారి వద్ద ఉ న్న రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ పాఠశాల ,కళాశాలకు వెళ్లని విద్యార్థుల జాబితా ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు శ్రీ అంకిత గారు, రెవిన్యూ శ్రీ.కిరణ్ కుమార్ గారు, డి ఆర్ డి ఓ శ్రీ సాయ గౌడ్ , ఆర్డీవో రాజేంద్రకుమార్ , మెప్మా పీడీ రాజేందర్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ రమేష్ గారు, డాక్టర్ రాజు గారు, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పిఓ డాక్టర్ వినీత్ , జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి నాగోరావు, విద్యాశాఖ నుండి విజయభాస్కర్,ఆర్.బి. స్.కె మేనేజర్ సచిన్, డి హెచ్ ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ వెంకటేశం, ఆర్.బి. స్.కె సిబ్బంది, పాల్గొన్నారు.

## అయోధ్య ప్రధాన పూజారికి అస్వస్థత.. లక్నో ఆస్పత్రికి తరలింపు

అయోధ్య,ఫిబ్రవరి 3(సాక్ష్యం):
అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ (85) ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో లక్నోలోని ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. సత్యేంద్ర దాస్ మధుమేహం, బీపీతో బాధపడుతూ ఆదివారం ఆస్పత్రిలో చేరారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నాయి. తాము అందిస్తున్న వైద్యానికి ఆయన స్పందిస్తున్నారని



వైద్యులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రదాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. 20 ఏళ్ల వయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా కొనసాగుతున్నారు.

## విపత్తులు సంభవించిన సమయాల్లో ప్రజలకు అండగా నిలవాలి...

### ఆపద మిత్ర’ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్...

నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 03 :
అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలంటీర్లకు సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు ఇరవై రోజుల పాటు ‘ఆపద మిత్ర’ కార్యక్రమం పేరిట






శిక్షణను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా కానీ, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించే కార్యక్రమానికి 2016 లో శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రయోగాత్మక దశగా దేశంలోని 30 జిల్లాలలో మొదటగా ఈ తరహా శిక్షణ అందించారని, దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వాలంటీర్లను ఎంపిక చేసి ఆపద మిత్ర పేరిట శిక్షణ అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఎంతో కీలకమైనదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, విపత్తులు సంభవించిన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఏవైనా అంశాలు అర్థం కాకపోతే నిస్సంకోచంగా వాటి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆపద మిత్ర కార్యకర్తలకు మొదటి విడత శిక్షణ సమయంలో గుర్తింపు కార్డుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, రెండవ దశ శిక్షణలో బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, మూడవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సుమారు 10 వేల రూపాయల వరకు విలువ గల ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పరికరాలను అందించడం జరుగుతుందని వివరించారు. భారీ వర్షాలు, అగ్ని ప్రమాదాలు వంటివి సంభవించిన సమయంలో ఎలా వ్యవహరించాలి, సీపీఆర్ ఎలా నిర్వహించాలి తదితర అంశాలను శిక్షణలో క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు.

అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, భూకంపం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కానప్పటికీ, అవి సంభవించిన సమయాలలో తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆపదమిత్ర కార్యకర్తలు ఎంతో గురుతర బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉన్నందున శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుకోని రీతిలో ఉపద్రవాలు సంభవించినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ నష్ట నివారణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ సైనికులుగా సమర్ధవంతమైన పాత్రను పోషిస్తూ ఆపదమిత్ర కార్యక్రమానికి సార్ధకత చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఎంత త్వరగా స్పందిస్తే, అంత ఎక్కువగా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు కురిసినప్పుడు, భూకంపాలు, పేలుళ్లు వంటి విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదకర రసాయనాలు విడుదలైన సమాయాలలో ఎలా వ్యవహరించాలి, ఎలాంటి పరికరాలు వినియోగించాలి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలను అగ్నిమాపక శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ ప్రదర్శనల ద్వారా ఇరవై రోజుల పాటు ప్రయోగాత్మకంగా శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదిన నామినేషన్ వేయనున్న పిడిఎఫ్ అభ్యర్థి

గుంటూరు,ఫిబ్రవరి3(సాక్ష్యం): కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు ఈనెల 10వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సభ నిర్వహించి అక్కడి నుండి భారీ ప్రదర్శనగా జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి అక్కడ నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.

## సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

**నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక.. 49 మందితో రాష్ట్ర కమిటీ, 15 మందితో కార్యదర్శివర్గం..**

నెల్లూరు,ఫిబ్రవరి3(సాక్ష్యం): భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమామహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏవీ నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

## ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యత పెంచండి

### గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యం
### యాజమాన్యాలకు మంత్రి లోకేశ్ సూచన

అమరావతి:,ఫిబ్రవరి 3(సాక్ష్యం): రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున... ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే రూ.571.96 కోట్లు విడుదల చేశామని.. రెండు, మూడు రోజుల్లో మిగిలిన రూ.216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. చర్చలు, సంప్రదింపుల ద్వారానే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఔజీసజీ ఒసీ।బఠ) స్పష్టం చేశారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్‌తో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజినీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులను సవరించాలని విజ్ఞప్తి చేశారు.

## అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్

### నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం
### విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర

విజయవాడ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): ఎర్రుపాలెం – నంబూరు మధ్య అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్ నిర్మాణాన్ని నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్టు విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం ట్రాక్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన పక్రియ కొనసాగుతోందన్నారు. రూ.2,545 కోట్లతో అమరావతికి కొత్త రైల్వే లైన్‌ను గతేడాది అక్టోబర్‌లో కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదించినట్టు గుర్తు చేశారు. ఈ లైన్ అమరావతి నుంచి గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, చెన్నై సహా పలు ప్రాంతాలతో కలుపుతుందన్నారు.ఈ ఏడాది జనవరి నాటికి విజయవాడ డివిజన్ రూ.4,865 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసిందని, ఇది గతేడాది కంటే 3.62శాతం ఎక్కువని తెలిపారు. ఈ ఏడాది విజయవాడ డివిజన్ నుంచి రూ.5వేల కోట్లకు పైగా ఆదాయం రాబట్టాలన్నదే లక్ష్యమన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఏడాదికి రూ.500 కోట్ల ఆదాయాన్ని పొందే స్టేషన్‌గా గుర్తింపు పొందిందని డీఆర్ఎం తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల కోసం రూ.271కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. విజయవాడ – విశాఖ డివిజన్ మధ్య 128 కిలోమీటర్ల ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పూర్తి చేశామన్న డీఆర్ఎం.. దీనివల్లే సంక్రాంతి పండుగ సీజన్‌లో విజయవాడ డివిజన్ 86 శాతం పంక్చువాలిటీతో రైళ్లు నడిపినట్లు తెలిపారు.

## అసెంబ్లీకి వరుసగా రాకుంటే సభ్యత్వం రద్దు

### డిప్యూటి స్పీకర్ రఘురామ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ వరుసగా 60 రోజులు అసెంబ్లీకి దుమ్మా కొడితే.. శాసనసభ సభ్యత్వం దానంతట అదే రద్దవుతుందని ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు చెప్పారు. ప్రతిపక్ష నేత హోదా కోసం కోర్టులో కేసు ఉన్నా దాంతో సంబంధం లేదన్నారు. సోమవారం ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'ఏ సభ్యుడు అయినా అసెంబ్లీకి రాకపోతే సహేతుక కారణాలతో సెలవు అభ్యర్థన ఇవ్వాలి. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలేగానీ, స్పీకర్ కాదు. ఏ శాసనసభ్యుడైనా వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే సభ్యత్వం రద్దవుతుంది. అసెంబ్లీకి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోవచ్చు. అలా చేస్తే తన సీటు కాపాడుకోవచ్చు. జగన్ ఇప్పటివరకు సెలవు అభ్యర్థన ఇవ్వలేదు. వరుసగా 60 రోజులు రాకపోతే పులివెందులకు తప్పకుండా ఉపఎన్నిక వస్తుంది' అని రఘురామకృష్ణరాజు తెలిపారు.

## తిరుమలలో రథసప్తమి శోభ

తిరుమల,ఫిబ్రవరి3(సాక్ష్యం): రథసప్తమి వేడుకలకు తిరుమల సుందరంగా ముస్తాబైంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు సప్తవాహనాలపై శ్రీనివాసుని దర్శనానికి వచ్చే భక్తుల కోసం తితిదే విస్తృత ఏర్పాట్లు చేసింది. మలయప్ప స్వామి ఊరేగింపు కోసం తిరుమాడ వీధులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మాడ వీధుల్లో ఏర్పాట్లను సోమవారం తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తదితరులు పరిశీలించారు. గ్యాలరీల్లో అన్న ప్రసాదం పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు వంటి సౌకర్యాలను తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు, విజిలెన్స్ సమన్వయంతో మాడ వీధుల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.

# ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్

**ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా మారుతోంది**

**ఏఐ సాంకేతికతలో ముందు వరుసలో ఇండియా**

**వికసిత భాతర్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్**

**మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(సాక్ష్యం): ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసిన ప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానికరమన్నారు. ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయింద న్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఏపీలో పెట్టుబడులకు అపార



అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చారని.. సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు లేకుండా స్వయం సమృద్ధి కుటుంబ స్థాయిలో సాధ్యపడుతుందన్నారు. 'చాలా కాలం క్రితం ఒక మాట చెప్పా.. కమ్యూనిజం అయిపోయింది.. ఇప్పుడు టూరిజం మాత్రమే మిగిలి ఉంది అని. ఇప్పుడు అదే జరిగింది. చైనాలో కూడా అనుసరిస్తున్న విధానం కమ్యూనిజం కాదు. సరైన నాయకత్వంలో సరైన దిశలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌లో రెండూ ఫెయల్యూర్ మోడల్స్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో డ్రైనేజీ వాటర్, డ్రింకింగ్ వాటర్ కలిసిపోతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలని అనుకున్నారని.. కానీ ఢిల్లీలో ఆ పథకాన్ని అమలు చేయలేదని.. అలా చేస్తే క్రెడిట్ మోడీకే వెళ్తుందని చేయలేదని అన్నారు. స్వచ్ఛ భారత్ కూడా అమలు చేయలేదని.. ఢిల్లీలో ఎక్కడ చూసినా దుర్గంధమే... చెత్తాచెదారమే అని విమర్శించారు. ఢిల్లీలో కొత్త మౌలిక వసతులు ఏవైనా కల్పించారా? ఎప్పుడో కట్టినవే తప్ప కొత్త ప్రాజెక్ట్ ఏమీ లేవన్నారు. ఎవరైనా ఢిల్లీకి ఉపాధి అవకాశాల కోసం వస్తారని... కానీ ఇప్పుడు అందరూ ఢిల్లీ విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దావోస్‌లో అందరూ ఇండియా గురించి మాట్లాడుతున్నారన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్టానికి ఆక్సిజన్ ఇచ్చారని.. రాష్ట్ర అభివృద్ధికి ఇంకా కష్టపడాలని అన్నారు. గత పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్‌లో రాష్టానికి కొంత ప్రయారిటి ఇచ్చారన్నారు. బ్జడెట్‌లో ఏం ఇచ్చారని కొందరు అంటున్నారని.... మన పేరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చర్చిస్తానని.. లోటు బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు... షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఈరోజు ఏపీకి రానున్నారు సీఎం. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీ నుంచి ఏపీ సచివాలయానికి చంద్రబాబు రానున్నారు. ఆర్టీజీతో పాటు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలుపై ఫీడ్ బ్యాక్‌పై సమీక్ష చేయనున్నారు.

## చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

### ట్రస్ట్ తరపున నాలుగు అంబులెన్సుల అప్పగింత
### సూద్‌ను అబినందించిన సిఎం చంద్రబాబు

అమరావతి:,ఫిబ్రవరి 3(సాక్ష్యం): సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటింది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి




చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు.

మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷–లాన్ చేస్తున్నానని' చెప్పారు.

## బడ్జెట్‌లో ఎపి పేరు లేకుంటే నిధులు రానట్లు కాదు

### అనేక పథకాలకు నేరుగా నిధులు విడుదలవుతున్నాయి
### మీడియా సమావేశంలో చంద్రబాబు వవరణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(సాక్ష్యం): కేంద్ర బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావించలేదన్న విమర్శలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. పేరు ప్రస్తావించనంత



మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. 'కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉందని అన్నారు. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం' అని చంద్రబాబు తెలిపారు. సోమవారం ఆయ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు మార్మోగుతోందన్నారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బ్జడెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు. సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. దిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి దిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. దిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు.సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది. అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి

- **గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాళా**
- **రంగాల వారీగా పవ్ పాయింట్ ప్రజెంటేషన్**
- **ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతో చంద్రబాబు భేటీ**




న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(సాక్ష్యం): ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. 'దక్షిణాది రాష్టాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలన తో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్టాన్ని ఆర్థికంగా గ్టటెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు. ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు. తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

## 14 టైర్ల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 03): 14 టైర్ల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం స్థానిక లారీ ఓనర్ అసోసియేషన్ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా దుగ్గిపూడి ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శిగా తటవర్తి నాగభూషణం ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు దుగ్గిపొడి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలక వర్గం లారీ ఓనర్ లకు లోడింగ్ విషయంలో మేనేజ్ మెంట్ (బొగ్గు కాంట్రాక్టర్ )తో టన్నుకు ఒక రేటు చెప్పిన ఒప్పందం కుదుర్చుకొని లారీ ఓనర్ లకు తక్కువ ధర ఇవ్వడం,లోడింగ్ విషయంలో తనకు అనుకూలంగా ఉన్నవారికి త్వరగా





లోడింగ్ అనుమతి ఇవ్వడం,పర్సంటేజ్ లతో అధిక డబ్బు వసూళ్లు చేయడం, యూనియన్ లోని డబ్బును పక్కదారి పట్టించడం వంటి అనేక రకాల సమస్యలు ఉన్నాయని తెలిపారు.అటువంటి వాటిని నిర్బంధించి నాతోటి ఓనర్లనందరిని సమాన దృష్టి తో చూస్తానని ఏ అవకతవకలు జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , పోలమూరు రాజు, వీరేంకి వెంకట గౌడ్ ,నక్క జీవ రత్నం, సుధాకర్ రెడ్డి నూతన కమిటీ కి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెపర్ల శాంత కుమార్, షేక్ బాషా, షేక్ అబ్దుల్ హకీం ,పల్లపోతు సాంబశివరావు, చిమ్మల రమేష్, వంకా మల్లేష్, వాసం సంజీవ్, చప్పిడి రమణ, చిమ్మల మహేష్, కుందేటి జార్జి చక్రవర్తి, కనపర్తి బనాకర్, నాగేల్లి దేవేందర్, వై రమేష్, పి రాము, స్వప్న వి వెంకన్న సత్యం, ఎండి రహీం పాషా, కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, శివ సైదులు, నగేష్ నాయుడు, సీనియర్ నాయకులు బూర్గుల నరసయ్య, సుబ్బారెడ్డి, గణేష్ రెడ్డి, గాండ్ల సురేష్, తదితరులు, పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో రాష్టానికి మొండి చేయి

### నిరసన తెలిపిన కాంగ్రెస్ కార్యకర్తలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 03)
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారనీ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.





సోమవారం ఆయన ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేసి, బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం. బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వకుండా గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్థిక ఇబ్బందులలోకి నెట్టేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ బడ్జెట్ లో కూడా తెలంగాణ రాష్ట్రానికి డెవలప్మెంట్ కోరుకోవట్లేదని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపులకు గురిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , కర్కాగూడెం అధ్యక్షులు ఏక్బాలుషన్ హుస్సే అశ్వాపురం సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి గాండ్ల సురేష్ కార్యకర్తలు,నాయకులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న పథకాలకి ప్రజలు ఆకర్షితులవున్నారు

### మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదెన బోయిన హరి తేజ్ కృష్ణ

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 03 (సాక్ష్యం న్యూస్):
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బాదలాపురం గ్రామానికి చెందిన గాదేనా బోయిన హరితేజ్ కృష్ణ మిర్యాలగూడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా.. నియమితులైన



ప్పటినుండి ఇప్పటివరకు కూడా గ్రామంలో అనేక రకాలైనటువంటి ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి గురించి మాట్లాడుతూ ప్రజల మన్ననలను పొందుతూ ప్రజా సేవకు అంకితమై ప్రజల కొరకు నేను అన్నట్టుగా పనిచేస్తున్నటువంటి హరితేజ కృష్ణ గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సమస్యలు వచ్చినా తనకు తెలియపరిస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానంటూ... ఎవరికి ఏ విషయమైనా నేను ముందు ఉంటానని నేనున్నాను అంటూ పత్రికా ముఖంగా తెలియపరిచారు. అదేవిధంగా బాధల పురం గ్రామంలో త్వరలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు.. అదేవిధంగా విద్యా వైద్యరంగంలో ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా తన వంతు సహకారం అందిస్తారని తెలిపారు. ఇదే విషయం మండల పరిధిలో ఏ గ్రామంలోనైనా నా వంతు సహాయ సహకారంతో ముందుంటానని తెలిపారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 03) బీ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులను ఆయన తెలిపారు.దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ బదిలీ వైఫ్ ఆఫ్ రాములు నా భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోయినాడు. అని అతని వృద్ధాప్య పెన్షన్ రద్దు చేయబడినదని వయోభారం వల్ల నాకు పక్షవాతం వచ్చినదని కావున నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం పిల్లవాగు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన చిన్న సన్నకారు రైతులకు ఉన్నటువంటి భూమిలో వర్షం నీటి మీద ఆధారపడి పంటలు పండిస్తున్నామని, వర్షాలు లేకపోవడం వల్ల మా పొలంలో వేసిన పంటలు మొత్తం ఎండిపోవడం జరిగిందని మా యొక్క స్థితిగతులను పరిశీలించి మా పొలాల్లో వ్యవసాయ బోర్లు,విద్యుత్ సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవో కి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం రామవరం 10వ వార్డు, 6వ వార్డు మధ్యలో ఉన్న వాగు ( కుంట) యందు వ్యర్థాల వలన గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ అందులో నివసిస్తున్న విషపురుగులు, పాములు, దోమల వలన వచ్చే రోగాలతో అనేక రకములుగా ఇబ్బందులు పడుతున్నామని తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి అందులో అసాంఘిక కార్యక్రమాలు, చీకటి సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని కొత్తగూడెం మున్సిపాలిటీ వారికి ఆదేశాలు జారీ చేసి, కుంటను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు దాని వలన వచ్చే రోగాల బారి నుండి కాపాడగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.కొత్తగూడెం మండలం 36వ వార్డుకు చెందిన అజ్మీర సురేష్ సన్నాఫ్ కిషన్ నాకు ఎటువంటి ఉపాధి లేక రోజు కూలి పనులకు వెళ్తున్నానని ఏదైనా ఎస్టీకి సంబంధించిన స్కీం కింద స్వయం ఉపాధికి ముద్ర లోన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.కొత్తగూడెం మండలం పరిస్థితి ఏర్పడిందని మా ఇండ్లపై ఉన్నటువంటి 11 కె వి హెచ్ టి లైను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీ నందు గల మా ఇండ్లపై నుండి విద్యుత్ శాఖ వారు 11 కేవీహెచ్టీ లైన్ వేసి ఉన్నారని దీనివల్ల మాకు ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవిస్తుందో తెలియని చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, అన్ని శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

### ఎన్నికల అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ పిబ్రవరి 03(సాక్ష్యం న్యూస్):
వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలలో ఎలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని ,ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఏవైనా సందేహాలు ఉన్నట్లయినా లేదా క్లరికల్ సమస్యలకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటిని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, తప్పకుండా పాటించాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధనలు అన్నింటిని తెలుసుకునేందుకు తనతో పాటు, అదనపు కలెక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా అభ్యర్థుల అఫిడవిట్ సమర్పణ, అన్నేక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నిబంధనాలను నిర్ధారించడం జరిగిందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అందరూ ఈ నిబంధనలను పాటించాల్సిందిగా ఆమె కోరారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకారం 24905 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## భారీ క్రేనును ప్రారంభించిన జిఎం దుర్గం రామచందర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 0 3)
ట్రాక్టర్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 40 టన్నుల కెపాసిటీ గల ఆధునిక టైర్ మౌంటెడ్ రఫ్ టెర్రైయిన్ భారీ క్రేన్ ను కండిషన్లో వుంచుకోవాలనీ అన్నారు. చేసే వృత్తికి పూర్తి న్యాయం చేస్తూ అత్యుత్తమ పని తీరుతో యాజమాన్యం ద్వారా ప్రతిభకు తగ్గ పురస్కారం అందుకోవాలని సూచించారు.





రూ.1.74 కోట్ల అంచనా వ్యయంతో సింగరేణి యాజమాన్యం కొనుగోలు చేసి మణుగూరు ఏరియా ఎంఎన్డీవో సి కి కేటాయించగా సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ డంపర్ సెక్షన్ లో లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా అవసరాన్ని గుర్తించి యాజామాన్యం భారీ క్రేన్ ను కేటాయించడం మనకు వృత్తి పరంగా అదనపు శక్తి చేకూరినట్టు అయిందన్నారు.
దాన్ని జాగ్రత్తగా వాడుకుంటూ క్రేన్ నిర్ణీత జీవిత కాలాన్ని వినియోగించుకొనెలా నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన భాధ్యత మనందరి పైన ఉంది. క్రేన్ ఆపరేటర్లు తమ అనుభవాన్ని వృత్తి నైపుణ్యతను జోడించి ఎలాంటి ప్రమాదాలకు అవకాశం ఇవ్వకుండ పూర్తి రక్షణ చర్యలు చేబట్టిన పీదప యంత్రాలను నడుపుకోవాలన్నారు. అవి నడిచేటప్పుడు శబ్దంలో వచ్చే తేడాను బట్టి లోపాన్ని పసిగట్టి సత్వర ముందస్తు మరమ్మత్తులతో, సకాల మెయిన్టెనెన్స్ తో క్రేన్ ను ప్రతి రోజు పూర్తి పని గంటలు నిరాటంకంగా వినియోగించుకొనేలా ఎల్లపుడూ మణుగూరు ఏరియాలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 127.60 లక్షల టన్నుల లక్ష్యం సాదించాలన్నారు. మనమందరం సమిష్టిగా కృషి చేయాలని నిర్ణీత పని గంటలను సద్వినియోగ పర్చుకోవాలని, రక్షణతో కూడిన నాణ్యతా గల బొగ్గు ఉత్పత్తి చేసి రవాణా చేయవలసిన భాధ్యత మనందరి పైన ఉందని. దానికి మనమందరం సమిష్టిగా పని చేయాలని సూచించారు. మణుగూరుఓసి నిర్దేశిత లక్ష్య సాధనలో ముందంజలో ఉందని, కార్మికులను, సుపర్వైజర్లను అధికారులను అభినందించారు. ఓసీ ప్రాజెక్ట్ విస్తరణ ద్వారా మణుగూరు ఏరియాకు ఉజ్వల భవిష్యత్తు. ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు ,ఆర్. శ్రీనివాస్ , ఏరియా రక్షణ అధికారి వెంకటరామా రావు, శ్రీనివాస చారి ,ఎస్ రమేశ్ , కే వెంకట్ రావు , ఎం అనురాధా , ఎంఎన్ ఓసి మేనేజర్ వెంకటేశ్వర్లు, ఆర్ భాస్కర్ రావు ,నవీన్ , శ్రీనివాస్ , బాబుల్ రాజ్ , ఇతర అధికారులు, గుర్తింపు సంఘం , ప్రాతినిధ్య సంఘం ఫిట్ సెక్రెటరీలు, సుపెర్వైజర్లు, మణుగూరు ఓసీ డెంపర్ సెక్షన్ ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

## కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

### అధికారులపై చర్యలు తీసుకోవాలన్న పిల్ తిరస్కరణ
### అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(సాక్ష్యం): కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.



## జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలి

### సిబ్బందిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 03):
3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ అభినందించారు .సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు



జరిగిన ఈ క్రీడల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 05 బంగారు పతకాలు, 01-రజత మరియు 08-కాంస్యం పతకాలు సాధించారన్నారు .జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పత కాలను గెలుచుకున్న క్రీడాకారులకు ప్రోత్సాహక నగదును అందజేశారు. పతకాలు సాధించిన సిబ్బంది వివారాలను తెలిపారు.ఏ ఆర్ కానిస్టేబుల్ వంశీకృష్ణ 100 మీటర్లు ఒక గోల్డ్ మెడల్,ఉమెన్ కానిస్టేబుల్ బి రత్నకుమారి యోగ ఒక గోల్డ్ ,జిమ్నాస్టిక్స్ ఒక గోల్డ్ మెడల్ ,కబడ్డీ ఒక బ్రాంజ్ మెడల్, 100 మీటర్లు హడల్స్ వన్ బ్రాంజ్ మెడల్,ఏ ఆర్ డబ్ల్యు పి సి సుష్మ 100 మీటర్లు గోల్డ్ మెడల్, 200 మీటర్లు ఒక గోల్డ్ మెడల్,డబ్ల్యూ పిసి రజని కబడ్డీ వన్ బ్రాంజ్ , రెజ్లింగ్ వన్ బ్రాంజ్ మెడల్ , పిసి హరికృష్ణ టగ్ ఆఫ్ వార్ ఒక బ్రాన్జ్ మెడల్,పిసి రామయ్య హ్యాండ్ బాల్ ఒక బ్రాంజ్ మెడల్ , పీసీ నాగరాజు పవర్ లిఫ్టింగ్ 87 కేజీ, ఒక బ్రాంజ్ మెడల్ఏ ఆర్ హెచ్ సి వెంకటేశ్వర్లు వెయిట్ లిఫ్టింగ్ 89 కేజీ సిల్వర్ మెడల్ ,పిసి ప్రవీణ్ బ్యాడ్మింటన్ ఒక బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్ ,తదితరులు, పాల్గొన్నారు.

## మంచు ఫ్యామిలీలో ఆస్తి చిచ్చు

### కలెక్టర్ ముందు హాజరైన తండ్రీకొడుకులు

హైదరాబాద్,ఫిబ్రవరి 3(సాక్ష్యం):
మంచు ఫ్యామిలీలో ఆస్తి తగాదాలు కొనసాగుతున్నాయి. ఆస్తి తగాదాలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నటుడు మోహన్ బాబు, మంచు మనోజ్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. డాక్యుమెంట్స్ తో కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వెళ్లారు మనోజ్. కలెక్టరేట్ కార్యాలయంలోని మెజిస్ట్రేట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎదుట విచారణకు హాజరయ్యారు . మోహన్ బాబు ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇద్దరికీ నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే.. జనవరి 18న





మోహన్ బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా జల్ పల్లిలో ఉన్న తన ఆస్థులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని .. తన నివాసంలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేసి తనకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరారు. మనోజ్ జల్ పల్లిలోని ఫామ్ హౌస్ లో ఉంటున్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని కలెక్టర్ ను మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదు పై స్పందించిన జిల్లా కలెక్టర్.. పోలీస్ ల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్నారు. అనంతరం జల్ పల్లి లోని ఫామ్ హౌస్ లో ఉంటున్న మంచు మనోజ్ కి నోటీసులిచ్చారు కలెక్టర్. ఈ క్రమంలోనే మనోజ్ తన లీగల్ టీంతో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిశారు. ఆస్తుల వివాదంపై చర్చించారు. మళ్ళీ ఫిబ్రవరి 3న విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారు

## అక్షర హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలు

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 3:
జిల్లా కేంద్రంలోని అక్షర హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్షర హై స్కూల్లో పంచమి సరస్వతి దేవి జయంతి ఉత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల



తల్లిదండ్రులు అక్షరాభ్యాసాన్ని చిన్నారులకు చేయించారు. తల్లిదండ్రులు , చిన్నారులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇట్టి కార్యక్రమలలో మన స్థానిక యం.ఎల్.ఎ. యన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించి పాఠ్య పుస్తకాలు చేసి, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియతను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమం మురులప్ప గారు, ఏన్సింతో ప్రిన్సిపాల్ రామృష్ణ, అలాగే ఉపాధ్యాయి బృందం పాల్గొని -చిన్నారి విద్యార్థులను అభినందనలు తెలియచేశారు.

## నేషనల్ చాంపియన్ షిప్ సాధించిన అక్షర హై స్కూల్ విద్యార్థులు

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 3:
జడ్చర్లలో జరిగిన 21వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ లో అక్షర హై స్కూల్ విద్యార్థులు చాంపియన్ సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు.



పోటిలో బంగారు పతకాలు సాధించారు.మనిదీప్, ఆదిత్య, బోయ, సహర్ష,ప్రతాప్ ఖయూం, జాకీర్, యశ్వంత, శ్రీరాం యదవ్, అంజలీ వెండి పథకాలు సాధించారు. అలంగే ఉత్తమ ప్రతిభ కనబర్చి చాంపియన్షిప్ బహుమతి కూడ సాంధించారు. ప్రతిథ కనరబరిచిన విద్యార్థులను స్కల్ ప్రిన్సిపాల్ రామృష్ణ, కరస్పాండెంత రమా మొగులప్ప, పాఠశాల పిఇటి రాజు విద్యార్థులను అభినందించారు.

## క్రీడాకారులకు పెద్దపీట ..

### క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 03)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం





పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ 2024 -25 క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ను ఇంత ఘనంగా నిర్వహించినందుకు ప్రెస్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. భద్రాచలం మండలం మహిళ క్రికెటర్ గొంగడి త్రిష అండర్ 19 టీ 20 క్రికెట్ వరల్డ్ కప్ లో తన అద్భుతమైన ఆటతో సెంచరీ సాధించింది అన్నారు.మహిళా అండర్ 19 టీ 20 వరల్డ్ కప్ భారత జట్టు గెలుపులో తన పాత్ర చాలా కీలకమని ,భారత్ విజయంతో యావత్ భారతానికి మహిళలోకానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.అటువంటి ఒక గొప్ప క్రికెటర్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. గోపాలపురం గ్రౌండ్ డెవలప్మెంట్ కొరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి గ్రౌండ్ డెవలప్ చెందే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసెల రామనాథం , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, కార్యకర్తలు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా సామూహిక అక్షరాభ్యాసం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 03): మణుగూరు ఎక్స్ లెంట్ హై స్కూల్ పాఠశాలలో అంగ రంగ వైభవంగా సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సోమవారం వసంత పంచమి వేడుకల్లో భాగంగా పండితుల మంత్రోచరణల మధ్య తలిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాస్యం చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాను ఖాన్ మాట్లాడుతూ జ్ఞానం వాక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అని అన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తలిదండ్రులు , తదితరులు,పాల్గొన్నారు



# బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం..

## -జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి
## -కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ నిరసన..

మహబూబ్ నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 3( సాక్ష్యం న్యూస్)
కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపులు తీరని అన్యాయం చేశారని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో బీహార్, ఢిల్లీకి, బిజెపి పాలిత నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రధానమంత్రికి, కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి విన్నవించినప్పటికీ బడ్జెట్లో కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. 8 మంది




రాష్ట్రాలకు నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. మహబూబ్ నగర్ లో సోమవారం కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూసి నిధుల కేటాయింపులు అన్యాయం చేసినందుకు నిరసనగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం పనితీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా, తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు,హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసి నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు బడ్జెట్లో బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధానంగా మహబూబ్ నగర్ ఎంపీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా విషయం, జిల్లాకు సంబంధించిన విషయాలు గాలికి వదిలేసి.. ముఖ్యమంత్రి ని విమర్శించడమే లక్ష్యంగా పనిచేస్తూ, జిల్లా ప్రయోజనాలను పూర్తిగా గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. మహబూబ్ నగర్ ఎంపీ పని తీరుపై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ లతోపాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం సవతి తల్లి ప్రేమ..**

**-మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధ్వజం..**

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో వివక్ష




చూపుతుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో యెన్నం శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీహార్ రాష్ట్రానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరియు ఎన్ డి ఏ పాలిత రాష్ట్రాల మీదనే ప్రేమ కురిపించిందనే విషయం బడ్జెట్ ను బట్టి చూస్తే చాలా స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను పూర్తిగా విస్మరించి వివక్షపూరితమైన ధోరణితో నిర్మలా సీతారామన్ వ్యవహరించారని, అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో తాను బిజెపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ,అప్పుడు పార్లమెంట్ లో ఫ్లోర్ లీడరుగా ఉన్న సుష్మా స్వరాజ్ తో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మీటింగ్ ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. ఆ సందర్భంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని ఆమె ఎన్నికల ముందు చెప్పారన్నారు. అలాగే నరేంద్ర మోడీ ఎంవీఎస్ కళాశాల మైదానంలో జరిగిన సభలో నిధులు ఇస్తామని పాలమూరు గడ్డమీద మాట ఇచ్చారన్నారు. దాదాపు 11 సంవత్సరాలు గడుస్తున్న సాక్షాత్తు ప్రధానమంత్రి కూడా ఇచ్చిన మాటను తప్పారని ఆయన అన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు 12 వరుసలతో గ్రీన్ ఫీల్డ్ లైన్ గా మారుస్తామని చెప్పి అందుకు కూడా నిధులు కేటాయించలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రాజెక్టులు అడుగుతున్నారని,వాటిని కూడా ఏవి పట్టించుకోకుండా, కనీసం పరిగణలోకి తీసుకోకుండా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వ్యవహరించారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.

ముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేకంగా ఆయా శాఖలలో తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిన వాటా గురించి, నిధుల గురించి ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే వినతి పత్రాలు కూడా ఇచ్చుకున్నారన్నారు.

కానీ బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతపైన ఉన్న ప్రేమ తెలంగాణ పట్ల చూపించలేదని ఆయన విమర్శించారు. మన నిరసన సెగలు ఢిల్లీలోని ప్రధానమంత్రి, హోంమంత్రి, ఆర్థిక మంత్రికీ తెలియాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి అధికార ప్రతినిధి జహి రక్తార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ఎన్ పీ.వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ సీజే.బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, ఐఎన్ టీ యు సి రాములు యాదవ్,జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గంజి ఆంజనేయులు, నాయకులు చలువగాలి రాఘవేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జహీర్, ఫయాజ్, అవేజ్, రాజు గౌడ్, సంజీవరెడ్డి, చర్ల శ్రీనివాసులు, నవనీత, సామ్యూల్ దాసరి, రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చదువే విద్యార్థులకు ఉన్నతమైన సంపద

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 3:
చదువే మనకు సంపద అని, చదువుతో సరితూగే ఆస్తులు ప్రపంచంలో ఏవి లేవని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో ఉచితంగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను మహబూబ్ నగర్ పట్టణం లోని అక్షర , ప్రజ్ఞ , శ్రీ ప్రతిభ, న్యూ రిషి, పద్మాలయ , గీతం హైస్కూల్ విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. మన మహబూబ్ నగర్ లో చదివిన అనన్య రెడ్డి దేశంలోనే సివిల్స్ లో 3వ ర్యాంకు సాధించిందని ఆమెను స్ఫూర్తి గా తీసుకోవాలని ఆయన సూచించారు. గత సంవత్సరం డిజిటల్ కంటెంట్ ను విద్యార్థులు వినియోగించుకోవడం వల్ల మన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో పదవతరగతి ఉత్తీర్ణత 23 శాతం వరకు అధికంగా వచ్చిందని, ఇది గత 2023 వ విద్యా సంవత్సరం కంటే అధికం అని ఆయన చెప్పారు. ఇది నేను చెప్పిన లెక్కలు కాదని విద్యాశాఖ అధికారుల ద్వారా వారు అందించిన రికార్డు లతో చెప్పుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ సంవత్సరం కూడా మీరు ఈ డిజిటల్ కంటెంట్ ద్వారా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. టెక్నాలజీ ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని , పదవ తరగతి అనంతరం ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల్లో మంచి ర్యాంకులు సాధించి మహబూబ్ నగర్ కు పేరు తీసుకురావాలని, మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. పదవతరగతి ఫలితాలలో మహబూబ్ నగర్ ను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు.







అనంతరం ఎమ్మెల్యే గారిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చల్మా రెడ్డి, వెంకటరమణ, రామకృష్ణ, మొగులప్ప, వంశీమోహన్ రెడ్డి, రిషి పూజిత వెంకటయ్య, పి.కృష్ణ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెజ్జుగం రాఘవేందర్, పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి దుర్గాబాయి దేశ్ ముఖ్ సేవలు మరువలేనివి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 3:
మహిళా అభ్యున్నతికి దుర్గాబాయి దేశ్ ముఖ్ సంస్థ సేవలు మరువలేనివని,ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుందని ఎమ్మెల్యే యెన్నం




శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణం లోని ఆసుపత్రి దగ్గర నూతనంగా నిర్మించిన ఫిజియోథెరపీ కళాశాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది కాని సమయ భావం వల్ల ముఖ్యమంత్రి హాజరు కాలేకపోయారని, కానీ ఆ అదృష్టం నాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన చెప్పారు. ఆంధ్ర మహిళా సభ అనేది హైదరాబాద్ లోని కాచిగూడ ప్రాంతంలో అనేక విద్యా సంస్థలు, ఆసుపత్రులు ఏర్పాటు చేసి, మహిళల కోసం పనిచేస్తూ , క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఈ సంస్థ వ్యవస్థాపకులు భారత దేశంలోనే ఒక సుప్రసిద్ధమైన స్వాతంత్ర సమర యోధులు అనేక పర్యాయాలు జైలుకు కూడా వెళ్లి స్వాతంత్రోద్యమంలో మహిళల పాత్ర కూడా ఉందని దుర్గాబాయి దేశ్ ముఖ్ తెలిపారని చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా 33 సంస్థలు గా విస్తరించి, మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని అందిస్తున్న సంస్థ సేవలు అమోఘం అని వారు మరిన్ని సంస్థలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. దుర్గాబాయి దేశ్ ముఖ్ తర్వాత వచ్చిన మేనేజ్మెంట్ కూడా చాలా క్రమశిక్షణ తోటి ఈ సంస్థలను ముందుకు తీసుకుపోవడం, ఆనందదాయకం అని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో ఒక నర్సింగ్ కాలేజ్ కూడా ఇక్కడ ఏర్పాటు చేయాలని , ప్రభుత్వం నుంచి మరియు మా నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందా , మాజీ చీఫ్ సెక్రటరీ ఐవీ సుబ్బారావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, దుర్గాబాయి దేశ్ ముఖ్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కార్డు పొందుటకు గడువు పెంపు. జీఎం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 03)
సింగరేణి సంస్థలో పని చేసి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ




పొందిన మణుగూరు ఏరియా మాజీ ఉద్యోగులకు, వారి భార్యలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించే నిమిత్తం సింగరేణి యాజమాన్యం కల్పించిన సిపిఆర్ఎంఎస్ ఎన్ ఈ మెడికల్ కార్డు సౌకర్యం కొరకు దరఖాస్తు చేసుకొనుటకు సింగరేణి యాజమాన్యం మరో మారు సర్కులర్ ను జారీ చేసి చివరి అవకాశం కల్పిస్తున్నట్లు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్పొరేట్ వారు జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఇంతవరకు మెడికల్ కార్డు పొందని / రిటైర్ అయిన, అర్హత కలిగిన ఉద్యోగులు రూ.60 వేలు కంట్రిబ్యూషన్ తో ఈ పథకం లో చేరవచ్చునని తెలిపారు.ఇప్పటివరకు ఏదైనా కారణాలవలన ధరఖాస్తు చేసుకొని అర్హత గల మాజీ ఉద్యోగులు మెడికల్ కార్డు పొందుటకు సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కలిపించిందని ఈ సదవకాశాన్ని తేదీ 31.03.2025లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.కావున ఏదేని కారణం వలన ఇప్పటి వరకు మెడికల్ కార్డ్ పొందకుండా పని చేసిన మాజీ ఉద్యోగులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని ఆరోగ్య భద్రత కొరకు వెంటనే మెడికల్ కార్డ్ పొందాలని,సంబందిత పూర్తి వివరాల కొరకు ఆయా గనులు/ డిపార్ట్మెంట్లు, సంక్షేమ అధికారి కార్యాలయం జిఎం కార్యలయంలోని పర్సనల్ విభాగంలోని ఏటిబి సెల్ యందు సంప్రదించవలసినదిగా ఆయన తెలియజేశారు.

## ప్రజా పాలన గ్రామ సభలో అవకతౌకలను గుర్తించాలి

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 03 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని బాధలపురం గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజా పాలన గ్రామసభలో ఎన్నో అవకతవకలు ఉ




న్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే విచారణ జరిపించి ఎవరికి భూములు ఉన్నవి ఎవరికి భూములు లేవు ఎవరు జాబ్ కార్డు అర్హులు ఎవరు జాబ్ కార్డు అర్హత లేని వారు వీరందరినీ గుర్తించి నిజమైన వారిని గుర్తించి పేద నిరుపేదలను ఆదుకోవాల్సిందిగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఉన్నత స్థాయి అధికారులు చర్చించుకొని తక్షణమే బాధలపురంలో జరిగినటువంటి అవకతవకలను సరిచేసి నిజమైన అర్హులకు మాత్రమే పథకాలు వర్తించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేయాలని కోరుతున్నారు. లేనియెడల సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమం చేపడతామని అంటున్నారు.

## టీ20ఐల్లో డబుల్ సెంచరీలు కూడా సాధ్యమే!

20 క్రికెట్‌లో సెంచరీ సాధించడం ఒక సవాలు. ఇప్పటికే కొందరు ఆటగాళ్లు సెంచరీలు సాధించి, పొట్టి ఫార్మాట్‌లోనూ ఈజీగా సెంచరీలు సాధించొచ్చని చూపిస్తున్నారు. ముఖ్యంగా భారత క్రికెట్‌లో ముగ్గురు యువ ఆటగాళ్ళు ఈ ఫార్మాట్‌లో ప్రావీణ్యం సంపాదించినట్లు కనిపిస్తోంది. వీరికి సెంచరీ సాధించడం అనేది వెన్నతో పెట్టిన విద్యలా మారింది. 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సులో ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్‌ల బ్యాటింగ్ ఎంత ప్రాణాంతకంగా ఉందంటే, ఈ బ్యాట్స్‌మెన్స్ టీ20లో డబుల్ సెంచరీ సాధించడానికి ఎంతో దూరంలో లేరని అనిపిస్తుంది. ముగ్గురు బ్యాట్స్‌మెన్‌ల గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ స్థానాన్ని సాధించలేకపోయాడు. 2018లో జింబాబ్వేపై 172 పరుగులు చేసిన ఆరోన్ ఫించ్ అంతర్జాతీయ టీ20లో అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. కానీ, ఈ రికార్డు 2 ఫిబ్రవరి 2025న తృటిలో సేవ్ అయింది. టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ వయసు 23 ఏళ్లు మాత్రమే. అయితే, టీ20, టెస్టు ఫార్మాట్లలో తన బ్యాటింగ్‌తో అగ్రశ్రేణి జట్లకు కూడా భయం పుట్టించాడు. జైస్వాల్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరపున 23 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతని పేరు మీద ఒక సెంచరీ ఉంది. అదే సమయంలో, జైస్వాల్ కూడా 84, 93 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌లతో సహా 5 అర్ధసెంచరీలు చేశాడు. జైస్వాల్ స్టైల్ ఎంత ప్రాణాంతకం అంటే భవిష్యత్తులో ఈ ఫార్మాట్‌లో డబుల్ సెంచరీ కూడా సాధించగలడు అని తెలుస్తోంది. యువరాజ్ సింగ్ శిష్యుడు అభిషేక్ శర్మ పొట్టి ఫార్మాట్‌లో డేంజరస్ ప్లేయర్‌గా మారాడు. తుఫాన్ ఆటతో ఈజీగా సెంచరీలు బాదేస్తున్నాడు. ఫిబ్రవరి 2న 24 ఏళ్ల అభిషేక్ శర్మ ఇంగ్లండ్‌పై విధ్వంసం సృష్టించాడు. అతను కేవలం 54 బంతుల్లో 135 పరుగుల భయంకరమైన ఇన్నింగ్స్‌తో దడ పుట్టించాడు. ఈ క్రమంలో అభిషేక్ ఎన్నో రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. టీ20లో భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. 4 ఓవర్లు మిగిలి ఉండగానే అనుకోకుండా అభిషేక్ వికెట్ కోల్పోయాడు. లేకుంటే డబుల్ సెంచరీ సాధించడం పెద్ద విషయం కాదు. అభిషేక్ 17 మ్యాచ్‌ల్లో 2 సెంచరీలు, హాఫ్ సెంచరీలు అతని పేరిట ఉన్నాయి. ఈ జాబితాలో కేవలం 22 ఏళ్ల వయసున్న తిలక్ వర్మ కూడా చేరిపోయాడు. దక్షిణాఫ్రికా టూర్‌లో సెంచరీ సాధించడం ద్వారా భారత్ వెలుపల సంచలనం సృష్టించాడు. తిలక్ కేవలం 25 టీ20 మ్యాచ్‌ల్లో 2 సెంచరీలు, 3 అర్ధసెంచరీలు సాధించాడు. దేశంలో అయినా, విదేశాల్లో అయినా తిలక్ వర్మ బ్యాట్‌తో సందడి చేస్తూనే ఉంటారు. ఇటువంటి పరిస్థితిలో, అతను టీ20లో డబుల్ సెంచరీ సాధించడాన్ని సవాలుగా స్వీకరించే సత్తా కూడా ఉంది.



# ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేనా?

## మెడికల్ స్కాన్ కోసం బెంగళూరుకు బుమ్రా

**భారత ప్రముఖ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా త్వరలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనడంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆస్ట్రేలియాలో జరిగిన 5వ టెస్టులో గాయపడిన బుమ్రా అప్పటి నుండి జాతీయ జట్టు తరఫున ఏ మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో కూడా అతను అందుబాటులో లేడు. బీసీసీఐ వైద్య బృందం అతన్ని ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధంగా ఉంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రాహుల్ లాంటి భారత సీనియర్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో పాల్గొని తమ ఆటను మెరుగుపర్చుకున్నారు. మహ్మద్ షమీ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే బుమ్రా విషయంపై ఇంకా స్పష్టత లేదు. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, బుమ్రా తన వెన్నునొప్పికి సంబంధించి తాజా స్కాన్ కోసం బెంగళూరుకు వెళ్లాడు. ఈ స్కాన్ రిపోర్ట్ ఆధారంగా వైద్య బృందం, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నివేదికను అందించనుంది. ఆ నివేదిక ఆధారంగా బుమ్రా తిరిగి పోటీ క్రికెట్ ఆడగలడా అనే విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు.**

ఇంగ్లండ్‌తో జరిగే తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడంలేదని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. బుమ్రా ఫిబ్రవరి ప్రారంభంలో వైద్య బృందం నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్సు పొందిన తర్వాత, వన్డే సిరీస్ చివరి మ్యాచ్‌కు తిరిగి రావచ్చని సూచించారు. "బుమ్రా ప్రస్తుతం ఐదు వారాల విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతని మెరుగుదలపై ఆధారపడి, ఫిబ్రవరిలో మరింత సమాచారం తెలుస్తుంది. బీసీసీఐ ఫిజియో నుండి అప్‌డేట్ రాగానే, అతని మళ్లీ క్రికెట్‌కు తిరిగి వచ్చే అవకాశంపై స్పష్టత వస్తుంది," అని అగార్కర్ వివరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బుమ్రా పూర్తిగా కోలుకోవాలని భారత జట్టు కోరుకుంటోంది. అతని గాయం పూర్తిగా నయం అయితేనే, అతను పెద్ద టోర్నమెంట్‌లో ఆడే అవకాశముంటుంది. బుమ్రా ఆరోగ్యంపై మరింత స్పష్టత వచ్చే వరకు అతని ఛాంపియన్స్ ట్రోఫీ పాల్గొనడం అనిశ్చితంగానే ఉంది. భారత జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ వైద్య బృందం బుమ్రా ఫిట్‌నెస్‌పై నిరంతరం నజరుపెడుతోంది. గతంలో గాయాల కారణంగా కొన్ని ప్రధాన టోర్నమెంట్లకు దూరమైన అనుభవం ఉన్న బుమ్రా, ఈసారి పూర్తిగా కోలుకుని ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సిద్ధంగా ఉండాలని జట్టు కోరుకుంటోంది. అతని లేకపోవడం భారత బౌలింగ్ విభాగానికి దెబ్బతీసే అవకాశం ఉన్నందున, సెలక్షన్ కమిటీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. బుమ్రా పూర్తిగా కోలుకుని తిరిగి జట్టులో చేరితే, భారత బౌలింగ్ దళం మరింత బలంగా ఉండే అవకాశముంది.



# సంజూ శాంసన్‌కు తీవ్ర గాయం

## నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్‌కు తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఐదో టీ20లో సంజూ శాంసన్ ఇండెక్స్ ఫింగర్ విరిగినట్లు సమాచారం. జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్ సంజూ గ్లోవ్స్‌కు బలంగా తాకడంతో చూపుడు వేలు విరిగినట్లు తెలుస్తోంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉందని, నెల రోజుల పాటు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఈ గాయం కారణంగా అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు సంజూ శాంసన్ దూరం కానున్నాడు. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం సంజూ శాంసన్.. తన స్వస్థలం తిరవనంతపురం వెళ్లాడు. త్వరలోనే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో చేరి రిహాబిలిటేషన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఎన్‌సీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత సంజూ మళ్లీ ఆటను మొదలు పెట్టనున్నాడు. 'సంజూ శాంసన్ కుడి చేతి చూపుడు వేలు విరిగింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి అతనికి ఐదు నుంచి 6 వారాల సమయం పట్టనుంది. కాబట్టి అతను రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడే అవకాశాలు లేవు. జమ్మూ కశ్మీర్, కేరళ మధ్య ఫిబ్రవరి 8-12 మధ్య పుణె వేదికగా జరగనుంది. ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా అతను దూరమయ్యే ఛాన్స్ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు మ్యాచ్‌ల్లోనూ పుల్ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. ఆఖరి టీ20లో గంటకు 150 కిలోమీటర్ల వేగంతో జోఫ్రా ఆర్చర్ వేసిన మూడో బంతినే సంజూ శాంసన్ గ్లోవ్స్‌కి బలంగా తాకింది. అయితే సంజూ శాంసన్ గాయంపై ఇప్పటి వరకు బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సంజూ శాంసన్ సైతం స్పందించలేదు. రాజస్థాన్ రాయల్స్ సారథిగా వ్యవహరిస్తున్న సంజూ శాంసన్ దూరమవ్వడం ఆ జట్టుకు తీరని లోటే. మార్చి 21 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అయితే ఆ సమయంలోపు అతను కోలుకుంటాడని సంజూ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.






# మహిళ జట్టుకు భారీ నజరానా

## రూ. 5 కోట్ల రివార్డ్ ప్రకటించిన బీసీసీఐ

మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. జట్టు సభ్యులతో పాటు సహాయ సిబ్బందికి కలిపి రూ.5 కోట్లు అందజేయనున్నట్లు వెల్లడించింది. అండర్-19 మహిళల ప్రపంచకప్ సాధించినందుకు అభినందనలు తెలిపింది. మలేషియాలో జరిగిన అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికాపై 9 వికెట్ల తేడాతో టీమ్ఇండియా ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. టీమ్ఇండియా బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమ్ఇండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష (44 పరుగులుబీ 33 బంతుల్లో: 8%ఇ%4) స్వల్ప ఛేదనలో అదరగొట్టింది. సనికె చక్లె (26 పరుగులు) రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. ఇక ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ భారత్ నెగ్గింది. ఈ టోర్నీలో తెలుగమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. ఇప్పటికే టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్ లోనూ మూడు వికెట్లతో రాణించింది. అటు ఛేదనను కూడా దూకుడుగా ఆరంభించింది. ఈ మ్యాచ్‌లో పరుగులు చేసింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది.

భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. తెలుగు క్రికెటర్ గొంగడి త్రిష టోర్నీ ఆసాంతం బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది.

# ఆస్ట్రేలియన్ క్రికెట్ 2025 అవార్డ్స్ ..

## అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్న ట్రావిస్ హెడ్

**ఆస్ట్రేలియన్ క్రికెట్ అవార్డ్స్ 2025 ప్రకటించారు. ఈసారి ట్రావిస్ హెడ్ (30) ప్రతిష్టాత్మకమైన అలన్ బోర్డర్ మెడల్‌ను గెలుచుకున్నాడు. అలానే మెన్స్ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కూడా అందుకున్నాడు. హెడ్ గత సంవత్సరంలో ఆస్ట్రేలియా తరఫున అద్భుతంగా రాణించాడు. టెస్టులు, వన్డేలు, టీ20%X%లలో కలిపి 1,427 పరుగులు చేశాడు. టెస్టులు, టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. వన్డేల్లో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్‌లో దూకుడు, కీలక సమయాల్లో పరుగులు చేయగల సత్తాతో హెడ్ ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతడి కెరీర్‌ను 2021 యాషెస్ సిరీస్‌లో బ్రిస్బేన్‌లో చేసిన సెంచరీ మలుపు తిప్పింది. అప్పటి నుంచి హెడ్ అటాకింగ్‌ని అలవాటుగా మార్చుకున్నాడు.**

2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆసీస్ వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలన్ బోర్డర్ మెడల్‌ను ప్రతి సంవత్సరం ఆస్ట్రేలియా అత్యుత్తమ మేల్ క్రికెటర్‌కి ప్రదానం చేస్తారు. ఆటగాళ్లు, మీడియా, అంపైర్‌ల నుంచి స్వీకరించిన ఓట్ల ఆధారంగా విజేతను ఎంపిక చేస్తారు. హెడ్ 208 ఓట్లతో గెలిచాడు. తర్వాతి స్థానాల్లో జోష్ హేజిల్‌వుడ్ (158 ఓట్లు), పాట్ కమిన్స్ (147 ఓట్లు) ఉన్నారు. శ్రీలంక టెస్ట్ పర్యటనలో ఉన్న హెడ్ ప్రత్యక్షంగా అవార్డును అందుకోలేకపోయాడు. వర్చువల్‌గా అవార్డును స్వీకరించాడు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. మరోవైపు బెలిండా క్లార్క్ అవార్డు (ఉత్తమ మహిళా క్రికెటర్)ను అన్నాబెల్ సదర్లాండ్ గెలుచుకుంది. మెన్స్ %u20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఆడమ్ జంపా నిలిచాడు. మహిళల %u20×% ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును జార్జియా వేర్‌హామ్ అందుకుంది. డొమెస్టిక్ దేశీయ ప్లేయర్స్ ఆఫ్ ది ఇయర్‌గా బ్యూ వెబ్‌స్టర్ (మెన్స్, జార్జియా వోల్ (ఉమెన్స్) నిలిచారు. బ్రాడ్‌మాన్ యంగ్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు సామ్ కొన్‌స్టాస్‌ను వరించింది.




# గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిన గోల్‌కీపర్

## కెరీర్‌లో 131 గోల్స్ సాధించిన రొసారియో సెని

ఫుట్‌బాల్ గేమ్‌లో గోల్స్ చేయడంలో అరుదైన రికార్డు నెలకొల్పిన గోల్ కీపర్ గురించి విన్నారా? ఎక్కడైనా గోల్ కీపర్ గోల్స్ ఆపుతాడు కానీ? చేస్తాడా? అంటారా? దాదాపు అలా జరగదు. కానీ బ్రెజిల్ గోల్ కీపర్ 'రోసారియో సెని' మాత్రం ప్రత్యేకం. ఫుట్‌బాల్ గోల్ కీపర్‌గా ఉంటూనే తన కెరీర్‌లో 100 కంటే ఎక్కువ గోల్స్ చేశాడు. ఏకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్నాడు. రొసారియో సెని తన కెరీర్‌లో ఫ్రీ-కిక్‌లు, పెనాల్టీల ద్వారా 131 గోల్స్ చేశాడు. కొన్ని నివేదికలు 128 గోల్స్ అని చెబుతున్నాయి. రొసారియో సెని సావో పాలో ఫుట్‌బాల్ క్లబ్ తరఫున రెండు దశాబ్దాలకు పైగా (1990-2015) ఆడాడు. 2015లో 42 సంవత్సరాల వయస్సులో సావో పాలో నుంచి రిటైర్ అయ్యాడు. అతడు వాస్తవానికి గోల్ కీపర్. కోర్టులో లాస్ట్ డిఫెండర్‌గా, బాల్ గోల్ వెళ్లకుండా ఆపడం అతడి బాధ్యత. అయినా అతడి కెరీర్‌లో ఫ్రీ-కిక్‌ల ద్వారా 59 గోల్స్, పెనాల్టీ కిక్‌ల ద్వారా 69 గోల్స్ చేశాడు. సెనీకి సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏంటంటే, దాదాపు తన కెరీర్ మొత్తం 'సావోపాలో ఫుట్‌బాల్ క్లబ్'తోనే గడిచింది. అతడు క్లబ్ తరఫున అత్యధికంగా 1237 మ్యాచ్‌లు ఆడాడు. బ్రెజిల్ జాతీయ జట్టు తరఫు 17 మ్యాచ్‌లు ఆడాడు. అయితే జాతీయ జట్టు తరఫున ఒక్క గోల్ కూడా చేయలేకపోయాడు. సావోపాలోతో 25 సంవత్సరాలు గడిపిన సెని, క్లబ్ కోసం అనేక ట్రోఫీలు గెలిచాడు. ఇందులో 20 మేజర్ టైటిల్స్ ఉన్నాయి. ఇందులో మూడు బ్రెజిలియన్ డొమెస్టిక్ లీగ్ టైటిల్స్, రెండు కోపా లిబర్టాడోర్స్, ఒక ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ ఉన్నాయి. సెని 2005 ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వ్యక్తిగతంగా గోల్డెన్ బాల్ అవార్డు గెలుచుకున్నాడు. సెనితో పాటు పరాగ్వే దిగ్గజ గోల్ కీపర్ లూయిస్ చిలవర్ట్ కూడా గోల్స్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. తన కెరీర్‌లో 67 గోల్స్ చేశాడు. కానీ స్కోరింగ్ పరంగా సెని కంటే చాలా వెనుకబడి ఉన్నాడు.



## ఘనంగా 'K-ర్యాంప్' ప్రారంభం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం గతేడాది 'క' సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశారు. ఆయన కెరీర్‌లోనే 'క' సినిమా హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. అలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్ తరువాత కిరణ్ అబ్బవరం ఎలాంటి సినిమా చేస్తారు? ఎలాంటి సబ్జెక్టులు ఎంచుకుంటారు? అన్న కుతుహలం ఆడియెన్స్‌లో పెరిగి పోయింది. ఈ క్రమంలో కిరణ్ అబ్బవరం 11వ ప్రాజెక్ట్ అప్డేట్ వచ్చింది. 'సామజవరగమన', 'ఊరుపేరు



భైరవకోన' వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత హాస్య మూవీస్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నంబర్ 7గా సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ నిర్మిస్తున్న కొత్త ప్రాజెక్ట్‌కి 'K-ర్యాంప్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ మూవీని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ 'K-ర్యాంప్' సినిమాకు కొత్త డైరెక్టర్ జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం జరిగిన ఈ సినిమాకు పూజా కార్యక్రమానికి దిల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి క్లాప్ కొట్టారు. నిర్మాత అనిల్ సుంకర కెమెరా స్విచ్చాన్ చేశారు. డైరెక్టర్స్ విజయ్ కనకమేడల, రామ్ అబ్బరాజు, యదు వంశీ, రైటర్ ప్రసన్న స్క్రిప్ట్ అందజేశారు. యోగి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటి, సీనియర్ నరేష్ పాల్గొన్నారు. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ చూస్తుంటే నిజంగానే ర్యాంప్ ఆడించేలా ఉన్నారు. ఇదేదో యాక్షన్ సీక్వెన్స్‌కు సంబంధించిన స్టిల్‌లా కనిపిస్తోంది. కిరణ్ అబ్బవరంను పూర్తిగా చూపించలేదు గానీ.. చుట్టూ ఆ మందిని చూస్తుంటే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్లాన్ చేసినట్టుగానే ఉన్నారు. టైటిల్ లోగోలో ఉన్న ఆ బొమ్మ, ఆ మందు సీసా, ఆ ఫుట్ బాల్‌ను చూస్తుంటే అందరిలోనూ ఆసక్తిరేకెత్తించేలా ఉన్నాయి. కథ ఏమై ఉంటుందా? అనే చర్చలు లేవనెత్తేలా ఈ టైటిల్ పోస్టర్ ఉంది.



## విష్ణు మంచు 'కన్నప్ప' నుంచి ప్రళయ కాల రుద్రుడిగా 'ప్రభాస్' లుక్ విడుదల

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను మోహన్ బాబు అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్ పెంచేశారు. ప్రతీ సోమవారం కన్నప్ప చిత్రంలోని పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సోమవారం నాడు కన్నప్ప నుంచి ప్రభాస్ పాత్రను రివీల్ చేశారు. రుద్రుడిగా ఈ చిత్రంలో ప్రభాస్ అద్భుతంగా కనిపించబో తున్నాడు. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు.. శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోషిస్తున్న పవర్ ఫుల్ పాత్రను అందరికీ పరిచయం చేశారు. ప్రభాస్ వేషధారణ, లుక్ చూస్తుంటే దైవత్వం ఉట్టి పడేలా కనిపిస్తోంది. ఇప్పటికే కన్నప్ప నుంచి శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ ఫస్ట్ లుక్ పోస్టర్లను చిత్రయూనిట్ రివీల్ చేసింది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, శరత్ కుమార్, మోహన్ బాబు, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్ అందరిలోనూ అంచనాలు పెంచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను సందర్శించే పనిలో పడింది. సినిమా విడుదలయ్యే లోపు పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణు మంచు తెలిపారు.

## సమాజానికి దగ్గరగా ఉండే చిత్రం " ది అవార్డ్ 1996"

**చేనేత కళాకారులపై చిత్రం అభినందనీయం దర్శక నిర్మాతలు, నటీనటులకు అభినందనలు**

**ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేసిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబు**

దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో.. దేహానికి నేతన్న అంతే ముఖ్యం. అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం " ది అవార్డ్ 1996" . పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ



చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ సురేష్ బాబుగారి చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆధ్యంతం వీక్షించిన సురేష్ బాబు గారు... దర్శక నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబుగారు మాట్లాడుతూ... ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాఫిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. అనంతరం చిత్ర యూనిట్ కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్ బాబు గారు అడిగి తెలుసుకున్నారు. తమ మూవీ ట్రైలర్ ను సురేష్ బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో అనుభవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర్ నచ్చడం, సినిమా గురించి అడిగి తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు. త్వరలోనే ది అవార్డ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు. ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి, సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు.

## 'సతీ లీలావతి' పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం..

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. వైవిధ్యమైన ప్రాతలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'. సోమవారం ఉదయం



ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా,సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య ''ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్ఫూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కుతుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ఈరోజు నుంచే ప్రారంభిస్తున్నాం'' అన్నారు. చిత్ర నిర్మాతలు నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి మాట్లాడుతూ ''మా జర్నీలో మాకు సపోర్ట్ చేస్తున్న ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ అధినేత కిరణ్‌గారికి ధన్యవాదాలు. అలాగే మా టీమ్‌కు అభినందించటానికి విచ్చేసిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఇతర సినీ ప్రముఖులకు స్పెషల్ థాంక్స్. మా డైరెక్టర్ తాతినేని సత్యగారు స్క్రిప్ట్ చెప్పగానే నేటి తరం ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సినిమా అనిపించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే సినిమాగా దీన్ని రూపొందిస్తున్నాం. సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ఈరోజు నుంచే ప్రారంభిస్తున్నాం. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తాం'' అన్నారు.

## 'కర్మ స్థలం' వంటి అద్భుతమైన చిత్రంలో నటించడంతో చాలా సంతృప్తి కలిగింది

### ఫస్ట్ లుక్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ అర్చన

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో అర్చన శాస్త్రి, మితాలీ చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు



పోషించారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

కర్మస్థలం అంటూ రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో కనిపించిన పాత్రలు, ఆ పోస్టర్‌ను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ఇక అర్చనా లుక్, గెటప్ ఈ పోస్టర్‌లో హైలెట్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్‌లో అమ్మవారి షాడో కనిపించడం చూస్తుంటే.. ఈ చిత్రానికి ఏ రేంజ్‌లో వీఎఫ్ఎక్స్‌ను వాడారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన అనంతరం..

హీరోయిన్ అర్చన మాట్లాడుతూ.. 'మహిషా సుర మర్ధిని కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కిం చారు. ఇంత మంచి సబ్జెక్ట్‌ని, కర్మ స్థలం వంటి అద్భుతమైన టైటిల్‌తో సినిమాను తెరకె క్కించిన రాకీ గారికి థాంక్స్. కథను చెప్పేందుకు వచ్చినప్పుడు రాకీని చూసి కొత్త వాడు కదా.. ఎలా తీస్తారో అని అనుకున్నాను. కానీ కథను అద్భుతంగా నెరేట్ చేశారు. కథను చాలా మంది అద్భుతంగా చెబుతారు. కానీ దాన్ని తెరపైకి తీసుకురావడంలో తడబ డుతుంటారు. కానీ నిర్మాత శ్రీనివాస్ గారి సహకారంతో దర్శకుడు సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. క్వాలిటీ పరంగా ఈ మూవీ పాన్ ఇండియ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమా పట్ల చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నాను. ఈ మూవీ నాకు చాలా ప్రత్యేకం. నా హృదయానికి ఎంతో దగ్గరైన చిత్రమిది. ఫస్ట్ లుక్ అద్భుతంగా ఉంది. ఆ రోజు జరిగిన షూటింగ్ నాకు ఇంకా గుర్తుంది. ఫైట్ సీక్వెన్స్ అద్భుతంగా వచ్చాయి. పోస్టర్ ఎంత ప్రభావం చూపిస్తోందో.. సినిమా కూడా అంతే ప్రభావం చూపించబోతోంది. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

దర్శకుడు రాకీ షెర్మన్ మాట్లాడుతూ.. ''కర్మ స్థలం' సినిమాకి మేం అంతా ప్రాణం పెట్టి, ఎంతో ఇష్టంతో పని చేశాం. వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఈ చిత్రం ఆలస్యం అవుతూ వచ్చింది. పాన్ ఇండియా రేంజ్‌లో ఆకట్టుకు నేలా ఈ సినిమా ఉంటుంది. నిర్మాత శ్రీనివాస్ గారు నా వెన్నంటి ఉండి నడిపించారు. అర్చన గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఆమె అందించిన సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. ఎం.ఎల్ రాజా మంచి సంగీతాన్ని అందించారు. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

నిర్మాత శ్రీనివాస్ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ.. ''కర్మ స్థలం' సినిమాను ఎంతో కష్టపడి చేశాం. మా దర్శకుడు ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో అందరినీ ఆకట్టుకునేలా చేశారు. అర్చన గారు అద్భుతంగా నటించారు. మా సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సంగీత దర్శకుడు ఎం.ఎల్. రాజా మాట్లాడుతూ.. 'నా మీద నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. పాటలు చాలా బాగా వచ్చాయి. ముమ్ముందు అవి రిలీజ్ కాబోతున్నాయి. అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు. దిల్ రమేష్ మాట్లాడుతూ.. 'తెలుగులో ఇంత వరకు కర్మస్థలం వంటి అద్భుతమైన టైటిల్ కనిపించ లేదు. ఈ సినిమా అద్భుతమైన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద'ని అన్నారు. బలగం సంజయ్ మాట్లాడుతూ.. ''కర్మస్థలం' కథ చెప్పినప్పుడే నాకు చాలా నచ్చింది. కథ ఎంత బాగా చెప్పారో.. అంతే అద్భుతంగా తీశారు. అర్చన గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

## ఎవ్వడిలో మేటర్ లేదు

వెండితెరపై ఆడియన్స్‌ని అలరించడానికి సినిమాలో చాలా అంశాలు కీలకపాత్ర పోషిస్తాయి. ఎలివేషన్స్, ఫైట్స్, డ్రామా, ఎమోషన్, అలాగే పాటలు తదితర అంశాలు ముఖ్యమైనవి. వీటిలో దేనికదే కీలకం. ఇక పాటలతోనే సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సందర్భాలెన్నో. ఇక మాస్‌ను ఊపేసే ఐటెం సాంగ్స్‌ది వేరే కథ. వాటికి ఉండే క్రేజ్ కూడా నెక్ట్స్ లెవెల్ అని చెప్పడంలో సందేహం లేదు. ఐటెం సాంగ్స్‌కి ఒకపుడు తెలుగు సినిమా చూసుకున్నా.. హిందీ సినిమా తీసుకున్నా ఈ పాటల్లో యాక్ట్ చేయడానికి కొందరు ఆర్టిస్టులు ప్రత్యేకంగా ఉండేవారు. వారిని చూడటానికి కుర్రకారు థియేటర్లకు పోటెత్తేవారు. మన దగ్గర జయమాలిని, జ్యోతిలక్ష్మి, సిల్క్ స్మిత వంటి వారు ఐటెం సాంగ్స్‌తోనే హీరోలను మించిన స్టార్ డమ్ సంపాదించుకున్నారు. తర్వాత నెమ్మదిగా ఐటెం సాంగ్స్ హవా తగ్గడం మొదలైంది. ఆ తర్వాత ఐటెం సాంగ్స్‌కు ఊపు తెచ్చిన నటి ఎవరైనా ఉన్నారంటే అది ముమైత్ ఖానే. టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ - సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో వచ్చిన పోకిరీలో ఇప్పటికింకా నా వయసు నిండా 16 సాంగ్‌తో మాస్‌ను ఒక ఊపింది. తిరునాళ్లు, జాతరలు, తీన్ మార్ డ్యాన్స్‌ల్లో ఇప్పటికీ ఈ సాంగ్ ఉ ండాల్సిందే. ఈ సాంగ్ తర్వాత ముమైత్ పేరు మారుమోగిపోయింది. పోకిరి తర్వాత యోగి, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, బుజ్జిగాడు, మగధీర, కెవ్వు కేక వంటి సినిమాలలో ఆమె వేసిన స్టెప్స్‌కి యూత్ పూనకంతో ఊగిపోయారు. ఇక పలు చిత్రాల్లో కీలకపాత్రలు పోషించి నటిగానూ మంచి మార్కులు కొట్టేశారు ముమైత్ ఖాన్. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ, బెంగాలీ, ఒడియా, డాఖినీ భాషల్లో ఆమె పలు చిత్రాల్లో నటించడంతో పాటు ఐటెం సాంగ్స్ చేశారు. ఆ తర్వాత తెలుగు తెరకు దూరమైన ముమైత్ ఖాన్ .. తిరిగి బిగ్‌బాస్ ద్వారా పలకరించారు. తర్వాత మళ్లీ కనిపించడం మానేసిన ఈ హాట్ బాంబ్.. ఇటీవల వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ, బెంగాలీ, ఒడియా, డాఖినీ భాషల్లో ఆమె పలు చిత్రాల్లో నటించడంతో పాటు ఐటెం సాంగ్స్ చేశారు. ఆ తర్వాత తెలుగు తెరకు దూరమైన ముమైత్ ఖాన్ .. తిరిగి బిగ్‌బాస్ ద్వారా పలకరించారు. తర్వాత మళ్లీ కనిపించడం మానేసిన ఈ హాట్ బాంబ్.. ఇటీవల వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తనకు పెద్ద యాక్సిడెంట్ అయ్యిందని, కోలుకోవడానికి చాలా సమయం పట్టిందని, బ్రెయిన్ నరాలు దెబ్బతినడంతో ఇంటికే పరిమితమైనట్లు చెప్పింది. ఓ సెటిల్ మెంట్ కేసులో ఓ బిజినెస్ మెన్ ను పెళ్లి చేసుకుందని కొన్ని పుకార్లు వచ్చాయి. వాటిలో ఏ ఒక్కటీ నిజం కాదని చెప్పింది. ఏ ఒక్కరూ నన్ను పెళ్లి చేసుకోమని అడగలేదని చెప్పింది. పెళ్లి అనేది ఒక అందమైన ఇది, మంచి పర్సన్ దొరికితే చేసుకుంటానని చెప్పింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ముమైత్ ఖాన్ ఎవరితో డేటింగ్ చేసిందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.



## చివరి వరకు సస్పెన్స్ మెయింటైన్ అవుతూనే ఉంటుంది..

### "ఒక పథకం ప్రకారం" దర్శక, నిర్మాత వినోద్ కుమార్ విజయన్

సంచలన దర్శకుడు పూరి జగన్నాధ్ సోదరుడు సాయిరామ్ శంకర్ నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ "ఒక పథకం ప్రకారం". వినోద్ విహాన్ ఫిల్మ్స్ - విహారి సినిమా హౌస్ ప్రై. లిమిటెడ్ బ్యానర్స్ పై గార్లపాటి రమేష్ తో కలిసి నిర్మిస్తూ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండ టంతో ప్రమోషన్స్‌లో భాగంగా దర్శక, నిర్మాత వినోద్ కుమార్ విజయన్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన ఆసక్తికరమైన విషయాలివే..

★ మీ సినీ జర్నీ ఎలా ప్రారంభమైంది? మాలీవుడ్‌లో మీరు చేసిన చిత్రాలేంటి?

చాలా చిన్న వయసులో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాను. నేను అక్కడ ప్రొడక్షన్ చేశాను. చాలా చిత్రాలను నిర్మించాను. దర్శకత్వం వహించాను. నేను చేసిన చిత్రాలకు జాతీయ అవార్డులు కూడా వచ్చాయి. ఫాహద్ ఫాజిల్‌ను, గోపీ సుందర్ వంటి వారిని ఇండస్ట్రీకి నేనే పరిచయం చేశాను. ఇప్పుడు మమ్ముట్టి సర్, ఫాహద్ ఫాజిల్‌లతో ప్రాజెక్టులు కూడా చేస్తున్నాను.

★ "ఒక పథకం ప్రకారం" సినిమా జర్నీ ఎలా ప్రారంభమైంది?

చిన్నప్పుడు మా ఇంటి పక్కన తెలుగు వాళ్లుండే వారు. వారింట్లోనే నేను ఎక్కువగా ఉండేవాడ్ని. అలా నాకు తెలుగు అలవాటు అయింది. ఆ టైంలో వారింట్లో నేను ఎన్టీఆర్ గారి సినిమాలు చూసేవాడిని. తెలుగులో నాకు సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. పైగా నాకు సాయి రామ్ శంకర్ ఎప్పటి నుంచో తెలుసు. మేం ఇద్దరం చాలా మంచి స్నేహితులం. ఓ సారి ఈ కథ గురించి చెప్పాను. అలా ఈ జర్నీ ప్రారంభమైంది.

★ "ఒక పథకం ప్రకారం" ఎలా ఉండబోతోంది? కాన్సెప్ట్ ఏంటి?

ఇది ఒక స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. ప్రతీ శుక్రవారం ఎన్నో సినిమాలు వస్తుంటాయి. ఈ శుక్రవారం మాత్రం ప్రేక్షకులు చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను చూడబోతోన్నారు. తెలుగు ఆడియెన్స్‌కు ఇది చాలా కొత్తగా అనిపిస్తుంది. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సీటు అంచున కూర్చోబెట్టేలా ఉంటుంది. ఇంటర్వెల్‌లోనే విలన్ ఎవరో కనిపెట్టండని ముందే సవాల్ విసురుతున్నాం.

★ "ఒక పథకం ప్రకారం" ప్రమోషన్స్‌ను ఎలా ప్లాన్ చేశారు?

ఇంటర్వెల్ తరువాత విలన్ ఎవరో కనిపెడితే పది వేలు ఇస్తామని అంటున్నాం. 50 థియేటర్ల నుంచి.. థియేటర్‌కి ఒకరు చొప్పున 50 మంది విజేతలకు 10 వేల రూపాయల చొప్పున బహుమతిని అందిస్తాం. మా సినిమాను వీలైనంత వరకు జనాల్లోకి తీసుకెళ్లేం దుకు ప్రయత్నిస్తున్నాం.

★ "ఒక పథకం ప్రకారం" చిత్రంలోని పాత్రలు ఎలా ఉంటాయి?

ఈ చిత్రంలో సాయి రామ్ శంకర్ చాలా కొత్తగా కనిపిస్తాడు. ఆ పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. ఇది వరకు కనిపించన ట్టుగా తెరపై కనిపిస్తారు. చాలా సెటిల్డ్‌గా నటించారు. శృతి సోధి, ఆషిమా నర్వాల్, సముద్రఖని పాత్రలు కూడా అందరినీ ఆకట్టుకుంటాయి. సెన్సార్ వాళ్లు కూడా సినిమాను చూసి మెచ్చుకున్నారు. చివరి వరకు సస్పెన్స్ మెయింటైన్ చేసేలా ఉంటుంది.

★మాలీవుడ్, టాలీవుడ్ మధ్య తేడా ఏంటి?

అక్కడికి, ఇక్కడికి ఫిల్మ్ మేకింగ్‌లో చాలా తేడా ఉంటుంది. టాలీవుడ్ చిత్రాల్లో ఎంటర్టైన్మెంట్ ఎక్కువగా ఉంటుంది. ఎక్కడైనా సరే కథను ఎలా చెబుతామనేది ముఖ్యం. ఈ సినిమా వరకు స్క్రీన్ ప్లే వరకు చాలా కొత్తగా ఉంటుంది. ఇదొక ప్రయోగం అనే చెప్పాలి. ఈ సినిమా విషయానికి వస్తే ఆడియెన్సే హీరో. ఇందులో మంచి సందేశం కూడా ఉంటుంది.



## నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756